వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 11, మే 2025 16 పేజీలు



# మిషన్ శక్తితో మహిళల సాధికారత

-బాలికల భద్రత భరోసా
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

16లో..

# విద్యార్థుల సంఖ్య పెంపుపై.. ఫోకస్

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీకి నిర్ణయం

మే 15 నాటికి జిల్లా కేంద్రాలకు సరఫరా చేసేలా చర్యలు

విద్యార్థులకు కలగనున్న ప్రయోజనం కొనసాగుతున్న బడిబాట

**ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుంది. ఎలాగైనా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని కృత నిశ్చయంతో ప్రభుత్వము ముందుకు సాగుతుంది. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పాఠశాలల్లో పూర్తిస్థాయి సౌకర్యాల కల్పన తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వము మరో అడుగు ముందుకేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు కూడా ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేసేలా నిర్ణయించింది. ఇప్పటికే ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందజేస్తున్న ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా అందజేసేందుకు నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు ఆహ్వానిస్తున్నారు. హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులకు విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేసింది. నోటు పుస్తకాలను ఈనెల 15 నాటికి ఆయా జిల్లా కేంద్రాలకు పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థుల వివరాలను సేకరించి ఏ మేరకు నోటు పుస్తకాలు అవసరమో లెక్కలు తీసుకుని నోటు పుస్తకాలు పంపనున్నారు. ప్రథమ, ద్వితీయ తరగతుల



2 లో..



16 లో..

# పుష్కరాల నిర్వహణకు.. సర్వం సిద్ధం

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**కాళేశ్వరం, మే 9, ప్రభాతవార్త**

కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నా యని, సరస్వతి పుష్కరాల ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలుండటంతో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్

# మంత్రి, సింగరేణి సీఎండీనీ కలసిన ఐఎన్టియుసి నాయకులు



16 లో..



16 లో..

# సర్వేయర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

-లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు
ఇదొక సువర్ణ అవకాశం
-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర

## విద్యార్థుల సంఖ్య పెంపు పై ఫోకస్


(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులకు మూడు నోటు పుస్తకాలు, మూడవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు నాలుగు నోటు పుస్తకాలు పంపిణీ చేయనున్నారు. వర్క్ బుక్స్ తో పాటు నోటు పుస్తకాలను కూడా అందజేస్తారు. ఆయా పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ప్రభుత్వము పలు పథకాలు ఉచితంగా అమలు చేస్తున్నందున విద్యార్థుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ప్రధానంగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన తర్వాత విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. వేసవి సెలవుల్లో సైతం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వేసవి సెలవులు ప్రకటించే ముందు కూడా బడిబాట కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని ఉపాధ్యాయులు కోరారు. తల్లిదండ్రులకు కూడా సూచించారు. ప్రస్తుతము ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వేసవి సెలవుల్లో కూడా బడిబాట నిర్వహిస్తున్నారు. జూన్ 6 నుంచి మరోసారి బడిబాట కార్యక్రమం ప్రారంభం కానుంది. జూన్ 12న వేసవి సెలవులు అనంతరము పాఠశాలలు పున ప్రారంభం అవుతాయి. ఇకనుంచి ప్రతి శుక్రవారం పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. ప్రత్యేక అవసరాల పిల్లల కోసం నిర్వహిస్తున్న భవిత కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మోలిక వసతులు కల్పించేందుకు గాను ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేసేందుకు విద్యాశాఖ సిద్ధంగా ఉంది. ఏ ఏ వసతులు అవసరమో ప్రతిపాదిస్తే నిధులు మంజూరు అవుతాయి. తద్వారా భవిత కేంద్రాల విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ ఏర్పాటుకు సౌకర్యాలు ఉన్న పాఠశాలలను గుర్తించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సంప్రదించి జిల్లా విద్యాశాఖ అధికారులు గుర్తించాల్సి ఉంటుంది. యు డైస్ గణాంకాలలో పలు వ్యత్యాసాలు చోటు చేసుకున్నాయి. డైట్ విద్యార్థులు యు డేస్ గణాంకాలపై పరిశీలన చేయగా పలు తప్పులు ఉన్నట్లుగా గుర్తించారు. వెంటనే వాటిని సవరించి యుడైస్ పోర్టల్లో అప్డేట్ చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానునందున ఇప్పటికే మొదటి విడతగా పాఠ్యపుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు పుస్తకాలను భద్రపరిచారు. మరో రెండు విడతలు పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రాలకు సరఫరా చేయనున్నారు. ఒక్కొక్క విద్యార్థికి అందజేసే రెండు జతల యూనిఫామ్ కుట్టించే కార్యక్రమం కొనసాగుతుంది. పాఠశాలలు పున ప్రారంభం రోజున పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం విద్యార్థులకు అందించేందుకు విద్యాశాఖ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. యూనిఫామ్ కుట్టే ప్రక్రియ వేగవంతంగా సాగుతుంది. వేసవి సెలవులకు ముందే విద్యార్థుల కొలతలను తీసుకొని వెళ్లారు. సెలవుల్లో కొలతల ప్రకారం యూనిఫామ్ కొడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ప్రభుత్వము ఫోకస్ పెట్టి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టింది.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు కృషి చేద్దాం

### ఐఎంఏ అధ్యక్షులు డా. గూడూరి హేమంత్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






సర్వైకల్ క్యాన్సర్ ముక్త్ భారత్ కొరకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు. స్థానిక ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల శాఖ, జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గైనకాలజీ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సి.పద్మిని మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజు రోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్. జి. శ్రీలత మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో జరిగిన వ్యాక్సినేషన్ లో 52 మంది బాలికలు, మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య నిపుణురాలు డాక్టర్ పద్మ రాథోడ్ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిల సమస్యల పరిష్కారానికి కృషి

### పంచాయితీ, గ్రామీణాభివృద్ధి మంత్రి సీతక్క

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని, తెలంగాణలో కొలువు దీరిప్రజా ప్రభుత్వంలో పంచాయితీ కార్యదర్శుల పాత్ర కీలకమని పంచాయితీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం జరిగిన పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళ్నన హైదరాబాద్ లో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరుగగా రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు జరుగాలన్నా పంచాయతీ కార్యదర్శుల బాధ్యతేనని చెప్పారు. పల్లెల్లోపచ్ఛధనం, పరిశు భ్రతను కాపాడడమే కాకుండా ప్రజలకు మోలిక వసతులు కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిసు న్నారని సీతక్క వ్యాఖ్యనించారు. కార్యదర్శుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలు అభివృద్ధి పదంలో నడుస్తున్నాయన్నాయంటే కార్యదర్శుల వల్లేనని స్పష్టం చేశారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పల్లెలన్నీ స్వచ్ఛంగా ఉంచుతూ దేశవ్యాప్తంగా ఎన్నో అవార్డులను తీసుకొస్తునారని ఇది పంచాయతీ కార్యదర్శుల వల్లనే సాధ్యమైందన్నారు. కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఓ పి ఎస్ నుండి జే పి ఎస్ గా మార్చి కార్యద ర్శులను రెగ్యులరైజ్ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. గ్రేడ్4 కార్యదర్శుల 4ఏళ్ల ప్రోహిబిషన్ కాలాన్ని సర్వీస్ లోకి తీసుకోవాలని సూచించారు. మెడికల్, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జగిత్యాల జిల్లా పంచాయితీ కార్యదర్శులు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం, జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ,కోశాధికారి సిద్ధం సతీష్ కుమార్, నునావత్ రాజ్, హరీష్ కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారుజగిత్యాల పట్టణ 14వ,13వ వార్డులలో 40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారుఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో దాదాపు ఒక కోటి 55 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. 13,14 వార్డులలో 40 లక్షలతో చేపట్టిన పనులను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. జగిత్యాల జిల్లా కేంద్రం నలువైపుల శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. విద్యానగర్, పోచమ్మ వాడ, బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉందని, పాఠశాల ఆవరణలో నీటి ట్యాంక్ మంజూరు చేయటం జరిగింది అని, స్థల పరిశీలన కూడా చేయటం జరిగింది అని అన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ కౌన్సిలర్ లు కూతురు పద్మ, కమాల్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అడువల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఎ ఈ శరన్, పట్టణ, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రత్నాకర్ రావు సేవలు మరువలేనివి

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాధాయ శాఖ మాజీ మంత్రి, జగిత్యాల జిల్లా బుగ్గారం మాజీ శాసనసభ్యులు జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం రత్నాకర్ రావు 5వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల పద్మ నాయక సంక్షేమ సంఘం నెలకొల్పిన జువ్వాడి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి సంఘం నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి, సంక్షేమం కోసం రత్నాకర్ రావు పరి తపించేవారన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమానికి పాటు పడడమే కాకుండా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎత్తిపోతల పథకాలను పెట్టి రైతుల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో యువకులు నడుచుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో ముప్పాల రాంచందర్ రావు, అయిలేని సాగర్ రావు, మాదాడి సుధాకర్ రావు, బోయినిపెల్లి ప్రశాంత్ రావు తదితరులు



పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 4వ వార్డుకు చెందిన చెట్పల్లి శ్రీనివాస్ కొడుకు అజయ్ రోడ్డు ప్రమాదం లో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. వెంట మాజీ కౌన్సిలర్ క్యాదసునవీన్, హనుమండ్లు, శంకర్, మహేష్, అనిల్, శివ కార్తీక్, తదితరులు ఉన్నారు. అలాగే జగిత్యాల పట్టణ 6వ వార్డుకు చెందిన కొలగాని రవి కొడుకు వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. వెంట నాయకులు కోలగాని సత్యం, అంజన్న శ్రీనివాస్, మల్లేశం, ప్రభాకర్, దేవయ్య, వెంకటేష్ ,హరీష్, తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని పోటీలో ఉంటా : సుందర్‌నాయక్

*నెల్లికుదురు, మే 10, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా, నాయకునిగా, ఎస్టీసెల్ అధ్యక్షునిగా వివిధ పదవులు చేస్తు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేసా,ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవులు చేపట్టుతున్న సందర్భంగా మండల పార్టీ అధ్యక్షునిగా నేను నాపేరును పోటీలో ఉంచడంతోపాటు పార్టీ పెద్దలను నాకు అవకాశం ఇవ్వమని కోరుకుంటానని మండలంలోని రాజ్యతండా శివారు ధరావత్ తండాకు చెందిన సుందర్‌నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... తాను 1999నుండి పార్టీలో సామాన్య కార్యకర్తగా 1999 నుండి 2004వరకు పార్టీ నుండి వార్డు సభ్యునిగా, 2008లో తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్‌గా, 2010 నుండి 2018 వరకు రెండు సార్లు ఎస్టీసెల్ మండల అధ్యక్షునిగా, 2019లో పార్టీ నుండి ఎంపిటీసిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయానని, 2020లో మండలంలోని శ్రీరామగిరి పిఏసిఎస్‌లో డైరెక్టర్‌గా పోటీ చేసి



కేవలం 2ఓట్లతేడాతో ఓటమిచెందానని, ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికి నేను పార్టీ నుండి పోటీచేసిన కాంగ్రెస్‌పార్టీ సామాన్య కార్యకర్తగా,నాయకునిగా పార్టీకి ఎంతో సేవలు చేసిన నన్ను అదిష్ఠానం గుర్తించి ఎస్టీ విభాగంలో మండల పార్టీ అధ్యక్షునిగా అవకాశం ఇస్తారని కోరుకుంటున్నట్లు తన మనస్సులోని మాటను తెలిపారు

## ఆర్టీసీ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకం : ఆర్ఎం విజయభాను

*తొర్రూరు,మే 10,ప్రభాతవార్త*



ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకమని వరంగల్ ఆర్ఎం విజయభాను తెలిపారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో వరంగల్ రీజియన్ ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ఆయా డిపోలకు చెందిన ఉత్తమ డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు,నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. తొర్రూరు డి ఎం పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఎం విజయభాను మాట్లాడారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. డ్రైవర్ గా విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వ్యసనాల జోలికి వెళ్ళవద్దని,డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలన్నారు. ఆర్టీసీ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలోనే ఉత్తమ రీజియన్ గా వరంగల్ ను నిలిపేందుకు స్బింది తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంలు భాను కిరణ్,మహేష్,ఎం ఎఫ్ విజయ్ కుమార్ ఆయా డిపోల మేనేజర్లు ధరం సింగ్ శివ ప్రసాద్ ప్రసన్నలక్ష్మి,ఇందు జ్యోత్స్న రవిచందర్ అర్పిత ఎస్టిఐ రజిత రెడ్డి,ఆయా డిపోల సిబ్బంది మల్లికార్జున్,ఆర్ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ రఘురామిరెడ్డి

### కరోనాలో రద్దు చేసిన రైళ్లను నడిపించాలి

*కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం పర్యటనలో భాగంగా రైల్వే స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ రఘురామిరెడ్డి సందర్శించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు నతనడక నడుస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత పాటించాలని ప్రజలకి , రైల్వే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్ లో అన్ని రకాల సౌకర్యాలతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. కరోనాలో రద్దు చేసినటువంటి రైళ్ల అన్నింటిని తక్షణం పునరుద్ధరణ చేయాలని కోవూరు రైల్వే లైన్ పనులు, డోర్నకల్ టు కొత్తగూడెం వరకు నడుస్తున్న డబ్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్లో మూడవ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని, కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పొడిగించి నడిపించాలని, కొత్తగూడెం నుండి తిరుపతికి , శిరిడీకిప్రత్యేక రైలు నడపాలని, తదితర రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డి ఆర్ యు సి సి మెంబర్ వైస్ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టీయూసీ నాయకులు రజాక్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయ్, హైమావతి, కేకే శ్రీనివాస్, రావి రాంబాబు, తలువు అనిల్, జయప్రకాష్, బాల ప్రసాద్, సాయి, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు తైతాలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో గోల్మాల్...!

**మా స్థలంలో పోస్తునే కాంటా**

**అధికారులకు విన్నవించిన మాకు**

**ఏమీ తెలియదు అంతా వాళ్ళ ఇష్టం**

**కాంటాలు కావట్లేదని ఎమ్మెల్యేకు**

**మొరపెట్టుకున్న ఫలితం శూన్యం**

*దంతాలపల్లి మే 10 ప్రభాతవార్త*



పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసినప్పటికీ నిర్వహణలో సరైన పద్ధతులు, మౌలిక సౌకర్యాల నిర్వహణ పాటించకపోవడంతో బాధిత రైతులు ఆవేదన చెంది ఉరుములతో కూడిన మబ్బులకి బయందోళన చెందుతున్న రైతులు. మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో ఈ దుస్థితి నెలకొంది. నెల రోజులు అయినా తాము తెచ్చిన ధాన్యం కాంటాలు కాకుండా ముదుపులు ఇచ్చిన వారికి కాంటాలు నిర్వహిస్తున్నారని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకి విన్నవించిన ఫోన్ లిఫ్ట్ చేయకుండా.. అంతా నిర్వాహకులదే మాదేమి లేదని వ్యవహరిస్తున్నారు. ఎండాకాలం అయినప్పటికీ వాతావరణ మార్పులు ఊహించని విధంగా రావడంతో అకాల వర్షం ఈదురుగాలులతో ఎప్పుడు ఏమవుతుందో నని ఎదురుచూస్తున్న అన్నదాతలకు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సరైన పద్ధతులు పాటించకుండా వ్యవహరించడంతో మండలంలోని ఆయా గ్రామాల్లో ఇలాంటి సమస్యలు చోటు చేసుకున్న ఘటనను ఎవరు ప్రశ్నించక పోకపోయినప్పటికీ రెండు కిలోలు ధాన్యాన్ని అదనంగా తీస్తున్నారని చెప్పకనే చెబుతున్నారు. ప్యాడి క్లీనర్లు, ఉన్నప్పటికీ అందులో పోసి కూలీలతో ఖర్చయ్యే బదులు కిలో పోయిన పర్వాలేదని విసిగి చెందిన రైతులు ఒక కిలో వదిలి పెడుతుంటే నిర్వాహకులు మరో కిలో అదనంగా రైతుల వద్ద నుంచి బస్తాకు తీస్తూ దోపిడికి గురి చేస్తున్నారు. ఇష్టారీతిగా కొనుగోలు సెంటర్లు నిర్వహించడంతో విసిగి చెందిన రైతులు ప్రభుత్వ తీరును శనివారం ఓ బాధిత రైతు తనకన్న వెనకాల వచ్చిన పేరు ఉన్న వ్యక్తులకు పదార్థాలు ఇస్తున్నారని బస్తాకు దారం సైతం తామే తెచ్చుకుంటున్నామని వడ్లు ఆరబోసే స్థలంలో ప్రదేశాన్ని శుభ్రం చేసుకున్నామని ఇన్ని చేస్తున్న తమకు సీరియల్ ప్రకారం కాంటాలు కాకుండా పైరవీలు చేస్తూ అదనపు గోల్మాల్ కు పాల్పడుతున్నారని బాధితులు ఆందోళనలు చెంది. ప్రభాతవార్త రిపోర్టర్ కు తమ సమస్యలను వెళ్ళబోసుకున్నారు. అధికారులు నిత్యం సందర్శనలు, తనిఖీలు చేస్తున్నప్పటికీ కింది స్థాయిలో పేద రైతులకు న్యాయం జరగడం లేదని చెపుతున్నారు. నిర్వాహకులు బాధిత రైతులు గ్రామస్తులు వచ్చి సీరియల్ ప్రకారం చేయాలని ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బాధిత రైతు వేడుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా ఇలాంటి గోల్మాల్ వ్యవహారాలు కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేయకుండా చూడాలని బాధిత రైతులు వాపోతున్నారు. జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి ప్రగతి శీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు: ఏ. ప్రవీణ్ వరి కోత అయిన తర్వాత ధాన్యాన్ని ఆరబెట్టి నెలరోజులు అవుతుంది ఇప్పటివరకు ధాన్యం తూకం వేయలేదు. తమ భూమిలో వడ్లు పోయలేదని నిర్వాహకులు జాప్యం చేస్తున్నారు. అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

## దేశంకోసం పోరాడిన వీరజవాన్లకు ప్రత్యేక పూజలు

*నెల్లికుదురు,మే 10, ప్రభాతవార్త*



కాశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదుల చర్య వలన ఎర్పడ్డ భారత్..పాక్ యుద్ధంలో భాతరదేశం తరువున విరోచితంగా,అతిభయంకంగా పోరాడి శత్రుదేశం పాక్‌కు బుద్ధిచెప్పిన వీరజవాన్లకు మండల కేంద్రానికి చెందిన ఆంజనేయస్వామి ఆలయంలో నెల్లికుదురు గ్రామప్రజల పక్షాన ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బిజేపి నాయకులు బీరవెళ్ళి సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి చంద్రప్రకాష్ శర్మ, పలువురు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంకర పోశారు సిసి రోడ్డు నిర్మాణం మరిచారు

*తొర్రూరు,మే 10,ప్రభాతవార్త*



తొర్రూరు పట్టణ కేంద్రంలో పాలక వర్గం నిర్లక్ష్యంతో సీసీ రోడ్డును ఏర్పాటు చేయకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్న కాలనీవాసులు పూర్తి వివరాల్లోకి వెళ్లితే తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్‌లోని స్థానిక బీరప్ప నగర్ లో ఉన్నటువంటి రోడ్డు నెంబర్ 10లో మున్సిపల్ శాఖ అధికారులు,గత పాలకవర్గం సిసి రోడ్లను ఏర్పాటు చేయగా 100 మీటర్ల సిసి రోడ్డు పొయకుండా కంకర పోసి నిర్లక్ష్యం వహించడంతో ఆ కాలనీవాసులు ఇంటి నుండి బయటికి వెళ్లాలంటే కంకర భయంతో బయటికి పోతున్నారని,అదేవిధంగా ఆ కంకర వాళ్ళకు గుచ్చుకొని ప్రమాదాలకు గురి అవుతున్నామని వాపోతూ అటుగా వెళ్లే పాదాచారులకు,ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది అవుతుందని కొన్ని సందర్భంలలో పోసిన కంకరపై వాహనదారులు తన వాహనాలతో కిందపడి ప్రమాదాలకు గురైన సందర్భాలు అనేకం ఉన్నాయని,చిన్న పిల్లలు పోసిన కంకరపై నడవడంతో కిందపడి చేతులు కాళ్లు విరిగిన సందర్భాలు ఉన్నయని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే,మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి మిగిలి ఉన్న 100 మీటర్ల సిసి రోడ్డు పనులను తక్షణమే చేపట్టి ఆ కాలనీవాసులను ప్రమాదాల నుండి కాపాడాలని సంబంధిత అధికారులను కోరుచున్నారు.

## రెండవ రోజు కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్

*కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:*

రెండవ రోజు ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ 2024 (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్) హోరాహోరీగా సాగింది. రెండవ రోజు మొదటి మ్యాచ్ కార్పొరేట్ టీం తో కొత్తగూడెం రీజియన్ టీం తలపడటం జరిగింది. ముందుగా కొత్తగూడెం రీజియన్ టీం బ్యాటింగ్ చేసి 15 ఓవర్లకు 129 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించాక కార్పొరేట్ టీం 7 వికెట్లు కోల్పోయి 130 పరుగులు సాధించి విజయం సాధించింది. రెండో మ్యాచ్ కొత్తగూడెం రీజియన్ టీంతో రామగుండం రీజియన్ టీం తలపడగా ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ టీం 7 వికెట్ నష్టపోయి105 పరుగులు చేయగా రామగుండం రీజియన్ టీం మూడు వికెట్ల కోల్పోయి 106 పరుగులు చేసి విజయం సాధించింది. మూడో మ్యాచ్ కార్పొరేట్ టీం తో బెల్లంపల్లి రీజియన్ టీం తలపడగా మొదటిగా బ్యాటింగ్ చేసిన బెల్లంపల్లి రీజియన్ టీం ఐదు వికెట్ కోల్పోయి 158 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కార్పొరేట్ టీం బ్యాటింగ్ కు రావాల్సి ఉంది.




## యువత అసాంఘీక కార్యకలపాలల్లో పాల్గొనవద్దు

**-మహదేవపూర్ పిఎస్ఐ సాయి శశాంక్**

**-ఎడపల్లి గ్రామ సందర్శన**

*మహదేవపూర్, మే 10, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామం నందు పిఎస్ఐ ఇద్దరూ సివిల్ కానిస్టేబుళ్లు మరియు ముగ్గురు టీజీఎస్పి కానిస్టేబుల్ లతో విలేజ్ సందర్శించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిఎస్ఐ సాయి శశాంక్ గ్రామంలోని ప్రజలను ఉద్దేశించి గ్రామంలో ఎవరైనా అనుమానితులు కొత్త వ్యక్తులు కనిపించినట్లయితే సమాచారం తమకు ఇవ్వాల్సిందిగా చెప్పారు. అలాగే యువత మాదకద్రవ్యాలు, గుడుంబా వైపు అలవాటు పడకుండా ఉండాలని, ఎవరైనా వాటిని విక్రయించినట్లయితే తమకు సమాచారం అందించాల్సిందిగా పిఎస్ఐ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పై వివరాలు అందించిన వ్యక్తులకు సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

## కర్రె గుట్టలో కగార్ ఆపరేషన్ కేంద్ర ప్రభుత్వం ఆపాలి

**-మాజీ కో-ఆప్షన్ సభ్యులు జావీద్ ఖాన్**

*కాటారం, మే 10, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం కగర్ ఆపరేషన్ చేస్తున్న వివిధ ప్రజా సంఘాల నుండి వ్యతిరేఖంగా గళం ఎత్తున్నారని మాజీ కో–ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు జావీద్ ఖాన్ అన్నారు. కగార్ పేరుతో దండకారణ్యంలో ముమ్మరంగా కొనసాగుతున్న ఆపరేషన్‌తో కర్రె గుట్టలను చుట్టుముట్టిన భద్రత బలగాలు మరియు మావోయిస్టుల మధ్య ఎన్కౌంటర్ వల్ల మావో, పోలీస్ చనిపోతున్నారన్నారు. మావోయిస్టులు కేంద్రానికి శాంతిచర్చల కోసం వారు పిలుపును ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం వినకపోవడం చాలా(విడ్డురం) అన్నారు. కానీ కేంద్ర రహస్యం ఏమిటో అర్థం అవ్వడం లేదన్నారు. కర్రే గుట్టల టార్గెట్ అనే కోణం ఉన్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం ఉందా లేదా అని మేధావులు, ప్రజాగొంతుకలు అడుగుతున్నాయన్నారు. దయచేసి కేంద్రప్రభుత్వాన్ని కోరేది ఒక్కటే మీరు శాంతి చర్చలు పిలవండి ప్రజాస్వామంను కాపాడండి అని కోరారు.

## సీఎండీని కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

*రుద్రంపూర్, మే 10 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను స్థానిక జనరల్ అసిస్టెంట్‌లతో భర్తీ చేయాలని సింగరేణి సంస్థ సిఎన్ఎండితో పాటు ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ కు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందించారు. శుక్రవారం సింగరేణి సంస్థలో నూతనంగా విడుదల చేసిన సర్క్యులర్‌ను సర్ఫేస్‌లో ఉన్న జనరల్ అసిస్టెంట్ పోస్టులను ఐదు సంవత్సరాల అండర్ గ్రౌండ్ సర్వీస్ చేసినవారే అర్హులుగా సర్క్యులర్ విడుదల చేయడమైనది, అలాగే సింగరేణి ఏరియాలలో ఏ ఏరియాలో నైనా సర్ఫేస్ లో జనరల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలంటే కచ్చితంగా కంపెనీ మొత్తం జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) వారి సీనియార్టీ ప్రకారంగా చేస్తామని సర్క్యులర్లో పొందుపరిచారన్నారు. అలా కాకుండా స్థానిక ఏరియాలలో(అండర్ గ్రౌండ్) లో పనిచేసే జనరల్ అసిస్టెంట్ లను సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ లుగా భర్తీ చేయాలని కొత్తగూడెం ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సింగరేణి సంస్థ సిఎన్ఎండి ఎన్ బలరాంను, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్‌లకు మెమరాండం ఇవ్వడం జరిగింది,

# రైస్ మిల్లు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి : సిపిఐ

*రాజాపేట మే 10 ప్రభాతవార్త*



రాజపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను నిండా దోపిడీ చేస్తున్నారని పరువులు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లు కలిసి తరుగు, కోతలు విధించి ముంచుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం అన్నారు. శనివారం రాజపేట మండలంలోని బొందుగుల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజమైన కొమురయ్య అనే రైతు 546 బస్తాలు కాంటా చేసి లారీ నింపగా 8 బస్తాలు ఆలేరు మల్లికార్జున రైస్ మిల్లర్ కోత విధించినట్లు తెలిపారు. అలాగే రాజం సత్యనారాయణ 404 బస్తాలు కాంటా కాగా సదరు మిల్లర్ ఐదు బస్తాలు కోత విధించినట్లు తెలిపారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తా మీద 500 గ్రాముల నుంచి కిలోన్నర వరకు ఎక్కువ తూకం వేసి దగా చేస్తుండగా మళ్లీ మిల్లర్లు కోత విధించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. వెయిటింగ్ చార్జ్ పేరున రైతుల నుంచి లారీ డ్రైవర్లు 1500 రూపాయలు తీసుకుంటున్నారని ఇలా రైతులును దోపిడీ చేయడం దారుణం అన్నారు. కరువుతో నష్టపోయిన రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు మిల్లర్లు దగా చేయడం పట్ల విచారణ చేపట్టి కలెక్టర్ రైతుల డబ్బులు రికవరీ చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న మండల స్థాయి అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మిల్లర్లపై, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మూల పోచయ్య, దువ్వల ఎల్లయ్య, బాల్ద శ్రీశైలం, పుట్ట గణేష్, జంగిటి సిద్దులు, పల్లె మల్లయ్య పాల్గొన్నారు.

## ధాన్యం చోరీ నుంచి వివరాలు తెలుసుకున్న తహసిల్దార్

*రాజాపేట, మే 10 ప్రభాతవా ర్త*



రాజాపేట మండలం నరసాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం రాసి నుండి సుమారు మూడు క్వింటాళ్ల ధాన్యం చోరీ కాగా శనివారం తహసీల్దార్ ఇంద్రాకర్ అనిత పోలీసులతో కలిసి రైతు నమిల శ్రీహరితో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అతి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. అంతకుముందు ఇతర ఐపిపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలోని 61 లబ్ధిదారుల ను ఆమె ర్యాండం గా క్షేత్ర పరిశీలన చేశారు.

## వయోవృద్ధుల సంక్షేమం కోసమే కమిటీలు

*రాజపేట మే 10 ప్రభాతవార్త*

వయోవృద్ధుల సంక్షేమం కోసమే, సమస్యల పరిష్కారం కై కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు రిటైర్డ్ ఎంఈవో బల్ల దామోదర్ అన్నారు. శనివారం నూతన గ్రామ పంచాయతీ లు గా ఏర్పడ్డ మొల్లగూడ, కొత్త జాలలో వయోవృద్ధుల సంరక్షణ కు సంబంధించి చట్టాలు, నియమావలి పై యువకులకు,వృద్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మొల్లగూడ తాజా మాజీ సర్పంచ్ రాజు, జెన్నాపల్లి లక్ష్మ రెడ్డి కొత్త జాల తాజా మాజీ ఉప సర్పంచ్ కోట గిరి పండరి, జలీల్ గ్రామస్తులు, టాస్క్ నుండి బల్ల దామోదర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.రాజాపేట మండలం లోని అన్ని 23 గ్రామపంచాయతీల లో వయోవృద్ధుల చట్టం 2007, నియామా వాళి2011, సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్,కరపత్రాలు పంపిణి ఆవిష్కరణ,అతికించుట,అవగాహహన వృద్ధులకు, యువకులకు కల్పించి నట్లు బల్ల దామోదర్ బూర్గు మహేందర్ రెడ్డి లు చెప్పారు. గ్రామ కమిటీ ల ఏర్పాటు పురోగతి లో ఉందన్నారు.

# నయనానందకరంగా నృసింహా స్వామి వారి జయంతోత్సవాలు

**-కాళీయమర్ధన కృష్ణాలంకారం,శ్రీరామ అలంకారాల్లో దర్శనమిచ్చిన స్వామివారు**

**-దర్శించి పరవశించిపోయిన భక్తజనం**

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో శ్రీనృసింహా



జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శ్రీస్వామి వారి కాళీయమర్ధన కృష్ణాలంకారం,శ్రీరామ అలంకారాల్లో దర్శనమిచ్చి భక్తుల



పరవశింజేశారు. మహోత్సవాలలో భాగంగా శనివారం దేవస్థానంలో ఉదయం నిత్య నృసింహా మూలమంత్ర హవనములు, లక్ష్మీ సూక్త, శ్రీవిష్ణు



సహస్రనామ పారాయణములు, అభిషేకాలు, నవకలశ స్నపనం, శ్రీస్వామి వారి, అమ్మవార్లకు లక్షపుష్పార్చన నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని కాళీయమర్ధన కృష్ణాలంకార గావించి ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యాజ్ఞిక బృందం, వేదపండితులు, అర్చకులు, పారాయణీకులు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా ఆలయ తిరుమాఢ వీధులలో ఊరేగించారు. అదేవిధంగా



సాయంకాలం శ్రీస్వామి వారి దేవస్థానంలో నిత్య హవనములు, సామూహిక పారాయణం, నృసింహా మూలమంత్ర హవనం వంటి క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని శ్రీరామునిగా అలంకరించి హనుమంత వాహనంపై ఊరేగించారు. ఈ వేడుకలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు సంచాలకులు ఎస్.వెంకట్రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణా ధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### -పాత గుట్ట ఆలయంలో



శ్రీపాత లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో సైతం నృసింహా జయంతి



మహోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం నిత్య నృసింహా మూలమంత్ర హవనం, లక్షపుష్పార్చన వంటి క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంకాలం నృసింహా మూలమంత్ర హవనములు నిత్య పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపారు.

## ప్రగతి చక్ర అవార్డ్స్ అందుకున్న వరంగల్ 2 డిపో కార్మికులు

*10, ప్రభాతవార్త హన్మకొండ టౌన్*

:టి జి ఎస్ ఆర్ టి సి తొర్రూరు డిపోలో శనివారం వరంగల్ రీజినల్ వ్యాప్తంగా ఈ చివరి ఆర్థిక త్రైమాస్సిక అనగా జనవరి 2025 నుండి మార్చి 2025 ప్రగతి చక్ర పురస్కారాలు రీజినల్ మేనేజర్ డి. విజయభాను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ 2 డిపో నుండి డి. సుధాకర్ మెకానిక్, ఎం. ఆర్. చంటయ్య ఎలక్ట్రీషియన్, సి. మధుసూదన్ హెల్పర్ లకు రీజనల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్ ల చేతుల మీదుగా బెస్ట్ పెర్ఫార్మెన్స్



అవార్డు తీసుకున్నారు. వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియ చేస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ అమల డి.ఐ. స్వామి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## పిడుగు పడి దూకిటి ఎద్దు దుర్మరణం

*రాయపర్తి ప్రభాతవార్త మే 10*



రాయపర్తి మండల కేంద్రంలోని మహబూబ్నగర్ గ్రామపంచాయతీ లో గల ఎలకపల్లి యాకయ్య రైతుకు చెందినటువంటి దుక్కిటి ఎద్దు. సాయంకాలం వచ్చిన అకాల వర్షం తో పాటు పిడుగుపాటు కి గురై రైతు పొలంలోనే మృతి చెందింది. దీనితో ఎలుక పెల్లి యాకయ్య కుటుంబం కన్నీరు మున్నీరు చెందుతూ రోదిస్తున్నారు. ప్రకృతి విపత్తుకు గురై మృతి చెందిన ఎద్దుకు, ప్రభుత్వం ఆ రైతుకు ఎంతో కొంత నష్టపరిహారం చెల్లించేలా కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్

*మే 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సుదీర్ఘకాల ఉద్యమం చేసే క్రమంలో అనేకమంది అనేక త్యాగాలు చేశారని వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని మేనిఫెస్టో కమిటీ సభ్యుడు రాష్ట్ర గ్రంధాలయ చైర్మెన్ డాక్టర్ రియాజ్ స్పష్టం చేశారు. హన్మకొండలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన దక్షి ణ తెలంగాణ ఉద్యమకారుల సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారులని గుర్తించడంలో ఉద్యమకారుల ఆశలు ఆకాంక్షల్ని నెరవేర్చడంలో గత ప్రభుత్వాలు విఫలం చెందాయని



చైర్మెన్ రియాజ్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రధానంగా తెలంగాణ ఉద్యమకారుల మీద కేసులు ఎత్తివేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తుందని రియాజ్ స్పష్టం చేశారు. తెలంగాణ కోసం ఎవరైతే ప్రాణ త్యాగాలు చేసారో వారికి రెగ్యులర్ పెన్షన్ ఇవ్వాలని దాదాపుగా సంవత్సర కాలం నుంచి అనేక అంశాల మీద ప్రభుత్వం త్వరగా నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తే క్రమంలో భాగంగానే తెలంగాణ ఉద్యమకాల ఆశలు ఆకాంక్షలు గౌరవిస్తామని చైర్మెన్ రియాజ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం పూర్తిగా నెరవేరుస్తామని ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమకారుల ఆశల్ని ఆకాంక్షల్ని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం ఉద్యమకారులకు చేస్తామని రాష్ట్ర గ్రంధాలయ చైర్మెన్ రియాజ్ స్పష్టం చేశారు .

## సోషల్ మీడియా కన్వీనర్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

*.శాయంపేట, మే 10, (ప్రభాతవార్త)*



శాయంపేట మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా దాసి శ్రావణ్ కుమార్ ఇటీవల ఎన్నికయ్యారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మండల పర్యటనలో భాగంగా శ్రవణ్ కుమార్ ను శాలువతో సత్కరించి అభినందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పార్టీలో ఉత్సాహంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపెల్లి నందం, మండల యూత్ అధ్యక్షులు మారెపల్లి మోహన్, శాయంపేట గ్రామశాఖ అధ్యక్షులు గాదె రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్, సీనియర్ నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి,కరుణ్ బాబు,సొల్ల కిష్టయ్య, గట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### శాసనమండలి మండలి డిప్యూటీ చైర్మన్ డా బండా ప్రకాష్

*.శాయంపేట, మే 10, (ప్రభాతవార్త)*

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని శాసనమండలి మండలి డిప్యూటీ చైర్మన్ డా,, బండా ప్రకాష్ అన్నారు.శనివారం మండలంలోని కొప్పుల గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషకరమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పల్లెబోయిన అశోక్, బుస మల్లేశం, బండి సారంగపాణి, దేవుడు సాంబయ్య, బీఆర్ఎస్



మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దాసి శ్రావణ్ కుమార్, ధైనంపల్లి సుమన్, మారపల్లి నంద, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ తదితరులు పాల్గొన్నారు.

## గోపా జిల్లా నూతన కమిటీ ఎన్నిజిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్

*సూర్యాపేట టౌన్, మే 10 ప్రభాతవార్త:*

గౌడ ప్రొఫెషనల్ ఆఫీషియల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు గా, నాతి సవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా చీకూరి కృష్ణ గౌడ్, గోపగాని గిరి గౌడ్, బండి సైదులు గౌడ్, నామాల గురుమూర్తి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యరగాని లక్ష్మయ్య గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా రాపర్తి మహేష్ గౌడ్, భూపతి నారాయణ గౌడ్, దోరెపల్లి రమేష్ గౌడ్, అంతటి వెంకన్న గౌడ్, జిల్లా కోశాధికారిగా ఐతగాని రాంబాబు గౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మారగాని వెంకన్న గౌడ్, మారగాని శంకర్ గౌడ్, మల్లం రమేష్ గౌడ్, లను గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ ఎస్ స్కూల్లో శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పూర్తి స్థాయి కమిటీని ప్రకటించారు. ఈసీ సభ్యులు గా బూర సుధాకర్ గౌడ్, కొన్నె మంజుల గౌడ్, గుణగంటి సురేందర్ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, యమ గాని సూర్యం గౌడ్,లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గోపా బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు



## ఇంటర్ ప్రథమ సంవత్సరం లో ప్రవేశానికి కౌన్సిలింగ్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఉమ్మడి నల్లగొండ జిల్లా లో 202526 విద్యా సంవత్సరానికి తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రదమ సంవత్సరంలో ప్రవేశము కొరకు 202425 విద్యా సంవత్సరము పదవ తరగతి లో ఉత్తీర్ణత పొందిన బాలురకు ఈనెల 15న ,బాలికలకు ఈనెల 16న ఉదయం 11.00 గంటలకు తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (బాలుర), మిర్యాలగూడ (అవంతిపురం) లో కౌన్సిలింగ్ నిర్వహించబడును. కౌబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సీఎంఆర్ ధాన్యం కట్టింగ్‌లో

**మిల్లర్లపై విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఆరా**

**రాష్ట్రంలోనే ములుగు జిల్లా**

**మిల్లర్లపై ప్రత్యేక దృష్టి**

**పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి,**

**మిల్లర్ల అలాట్మెంట్ పై వివరాల సేకరణ**

*ములుగు, మే 10, ప్రభాతవార్త :*

సీఎంఆర్ ధాన్యం కటింగ్ విషయంలో ములుగు జిల్లా మిల్లర్లపై ఇంటెలిజెన్స్, విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లాలో కొంతమంది మిల్లర్లు సీఎంఆర్ ధాన్యం దించుకోవడంలో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని, కావాలని ధాన్యం కటింగ్ కు పాల్పడుతున్నారని ఫిర్యాదులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎంఆర్ వరి ధాన్యం విషయం లో సన్నధాన్యానికి బోనస్ ఇవ్వడం, రేషన్ కార్డు హోల్డర్లకు సన్న బియ్యం అందజేయడం ముడిపడి ఉన్నది. జిల్లాలో మిల్లర్లు రబీ సీజన్ లో వచ్చే సన్నధాన్యం కారణంగా తాము నష్టపోతామని రబీ ధాన్యం తీసుకోవడానికి



నిరాకరించారు. ఆ తర్వాత జిల్లాలోని మిల్లర్లు తాము ధాన్యం తీసుకుంటామని ముందుకు వచ్చారు. రబీ సీజన్ ప్రారంభంలో ములుగు జిల్లాలో సీఎంఆర్ ధాన్యం తీసుకోవడంలో మిల్లర్లు నిరాకరించడంతో మంత్రి సీతక్కతో పాటు జిల్లా అధికార యంత్రాంగం ఇబ్బంది పడ్డారు. రైతుల ఇబ్బందిని అనుగమించేందుకుగాను పక్కనే ఉన్న అనుమకొండ జిల్లాకు ధాన్యం కేటాయించారు. ఈ విషయం రాష్ట్ర రాజధాని వరకు పాకడంతో కొంత మేరకు ప్రభుత్వం నుండి ములుగు జిల్లాకు రిమార్క్ ఏర్పడింది. దీనిని అధిగమించేందుకుగాను, రైతుల ధాన్యం కొనుగోళ్ల సమస్య పరిష్కారానికి మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. ములుగు జిల్లా రైతుల సమస్య పరిష్కారానికి తీవ్రంగా కృషి చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కొంతమంది మిల్లర్లు సిఎంఆర్ ధాన్యం దించుకోవడానికి ముందుకు వచ్చారు. అయితే మిల్లర్లు ధాన్యం ఆయా కొనుగోలు కేంద్రాల నుంచి వస్తుండడంతో రైతుల ధాన్యము లో కొంతమంది మిల్లర్లు కటింగ్ లకు పాల్పడుతున్నారు. కొన్ని రైస్ మిల్లుల్లో కిలో నుండి 5 కిలోల వరకు ధాన్యం కటింగ్ చేస్తుండడంతో రైతులు ఏమి చేయలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ విషయంపై అధికార యంత్రాంగం రైతుల ధాన్యాన్ని మిల్లర్లు ఒక్క కిలో కూడా కట్ చేయొద్దని ఆదేశాలు జారీ చేసినప్పటికీ మిల్లర్లు దాన్యం కటింగ్ చేపట్టడం జరుగుతుంది. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్న సిఎంఆర్ ధాన్యం కటింగ్ లపై నిఘవర్గాలు దృష్టి సారించాయి. ఇంటెలిజెన్స్, విజిలెన్స్ అధికారులు కటింగ్ చేసే మిల్లర్లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు సంబంధిత అధికారులు రైతులతో విశ్వసనీయంగా మాట్లాడుతూ వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. అలాగే ఒక్కొక్క ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ఎంత ధాన్యం మిల్లర్లకు కేటాయించబడింది ? రోజుకు ఎంత చేరుకుంటుంది ? ఎంత కటింగ్ అవుతుంది ? అనే వివరాలను వారు, అధికారుల నుండి తీసుకుంటున్నట్లు సమాచారం.

## బరిగలాని పల్లిలో ఉచిత కంటి శిబిరం

*ములుగు, మే 10, ప్రభాతవార్త :*



బి ఆర్ ఎస్ నాయకులు భూక్య జంపన్న ఆద్వర్యంలో డా. పి.ప్రశాంత్ నేతృత్వంలో డాక్టర్ల బృందం డా. తిరుపతి రావు ఆప్టికల్ ఆఫీసర్, నవీన్ ఫార్మసిస్ట్, మోనిక ఏ ఎన్ ఎమ్ చే ములుగు మండలం బరిగలాని పల్లి లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో వృద్ధులు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో ఉచిత వైద్య శిబిరానికి వచ్చి తమ తమ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లకు వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ వివిధ రకాల టెస్టులు చేయడం జరిగింది. అలాగే వివిధ రకాల అనారోగ్య బాధితులకు వారి వారి తగిన మందులను డాక్టర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అలాగే ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు భూక్య జంపన్నకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూక్య జంపన్నతో పాటు మేపా ములుగు జిల్లా అధ్యక్షులు విరబోయిన రాజేందర్,విక్రమ్ యాదవ్,మట్టేవాడ రాజు,డాంగి సురేందర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోపి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన సాని కొమ్ము రమేష్

**రెడ్డిరూ. 5 వేలు ఆర్థిక సాయం**

*ములుగు, మే 10, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన పోరిక గోపి నాయక్ అనారోగ్య కారణంతో ఇటీవలే చనిపోవడం జరిగింది. ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి చనిపోయిన పోరిక గోపి నాయక్ కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

*గోవిందరావు పేట ప్రభాతవార్త*



మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన సునిల్ అను వ్యక్తి బైక్ మీద 6 నెలల కిందట రంగాపూర్ నుండి పసరకు వెళ్తున్న క్రమంలో గోవిందరావు పేట సమీపంలో సెల్ ఫోన్ దారి జారిపోయింది. వెంటనే పసర పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పి ఈ ఐ ఆర్ యాప్ ను ఉపయోగించి, సెల్ ఫోన్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సెల్ ఫోను ఎస్ఐ ఆంజనేయులు శనివారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ఎవరిదైనా సెల్ ఫోన్ పోయిన, పోలీస్ స్టేషన్ ను సంప్రదించి పోయిన ఫోన్ ను సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా కనిపెట్టవచ్చునని ఎస్ ఐ తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది రతన్ పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో పాడిగేదె మృతి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



ఓ పాడిగేదె ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఉడుత రవి అనే రైతుకు చెందిన పాడిగేదె శనివారం మేతకు వెళ్లి వస్తున్న క్రమంలో గ్రామంలోని విద్యుత్ స్తంభానికి ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో సుమారు 50 వేలు ఆస్తినష్టం జరిగిందని బాధిత రైతు తెలిపారు. నిరుపేద కుటుంబానికి తనను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బోరున విలపించాడు.

# ములుగు వార్త

## కులం,ఆదాయం,నివాసం సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఆలస్యం ఎందుకు ?

**రాష్ట్ర నాయకులు జిముడ రాజు**

*వెంకటాపూర్ (రామప్ప), మే 10, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం అధికారులు విద్యార్థులకి సంబంధించిన కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్లు మంజూరు చేయడంలో ఆలస్యం చేస్తున్నారని నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు జిముడ రాజు తెలిపారు.పదవ తరగతి పూర్తి ఐన విద్యార్థులు మరియు వివిధ రకాల గురుకులాల్లో, కళాశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థులు తప్పనిసరిగా సర్టిఫికెట్లు అందించాలని,గత 10రోజుల క్రితం మీ సేవలో అప్లై చేసిన కూడా మండల తహశీల్దార్ కార్యాలయం అధికారులు ఆలస్యం చేయడం వల్ల నేటికీ విద్యార్థులకి సర్టిఫికెట్లు రాలేదని రాజు అన్నారు.ప్రభుత్వం సర్టిఫికెట్లు జారీ చేయడంలో మీ సేవ ద్వారా సులభతరం చేసిన కూడా అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఆలస్యం జరుగుతుందని రాజు తెలిపారు.రోజు మండల కార్యాలయం చుట్టూ తిరిగిన కూడ ఇంతవరకు సర్టిఫికెట్లు రాలేదని ఈ విషయం పై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వెంకటాపూర్ తహశీల్దార్ కార్యాలయం నుండి విద్యార్థులకి సర్టిఫికెట్లు ఇప్పించేలా కృషి చేయాలని రాజు తెలిపారు.

## పేదలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మృతుల కుటుంబాలకు అండ గా కాంగ్రెస్**

**వెంగ్లాపురం, కాల్లపెల్లి గ్రామాల ను**

**సందర్శన,మండల కమిటీ ఆద్వర్యంలో పరమార్శ**

**రాష్ట్రయువజన కాంగ్రేస్ కార్యదర్శి కుంజసూర్య**

*తాడ్వాయి ప్రభాతవార్త (మే 10)*

పేదప్రజలను ఆదుకుని కాంగ్రేసు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. ఏగ్రామంలో ఏ సమస్యవచ్చిన తెలుసుకుని పరామర్శించడం పరిస్కరిస్తున్నారు. మండలంలోని వెంగ్రాపురంలో తెల్లం ప్రియాంక అనేవిద్యార్థి పదిరోజుల క్రితం మృతిచెందినది. అదేవిదంగా కాల్వపెల్లిగ్రామంలో పురికన్నయ్య అనారోగ్యంతో మృతిచెందెను. మండలకమిటి ఆద్వర్యంలో రాష్టయువజన కాంగ్రేసు కార్యదర్శి కుంజసూర్య ఆగ్రామాలను సందర్శించి పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు, 50 కేజీ ల బియ్యం,10, వేలు ఆర్థికసాయం చేశారు. అదేవిదంగా కాల్లపెల్లికి చెందిన కాంగ్రేసు పార్టీనాయకుడు పురిసమ్మయ్య కుటుంబానికి రూ 10 వేలు ఆర్థికసాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేదల పక్షాన నిలబడి ఆదుకుంటుందని తెలిపారు. ఎవరు అధైర్యపడొద్దని సూచించారు. జిల్లాలోని ఏ ఊరిలో పేదలకు ఏసమస్య ఏర్పడినా తెల్సుకుని ,ఆగ్రామాలను, మండల కమిటి ఆద్వర్యంలో సందర్శించి ఆదు కుంటున్నామని, ఊవిషయం ప్రజలు గుర్తించుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు బొల్లుదేవేందర్ ముదిరాజ్, తాడ్వాయి మాజీసర్పంచు ఇర్పసునీల్ దొర, యాషాడపు మల్లయ్య, భూషబోయిన రవికుమార్, కొప్పులకార్తిక్, పీరీలశ్రావన్, బండారి చంద్రయ్య, వెంగ్లాపురం నాయకుడు చింతద ఎర్రయ్య, రవీందర్ రెడ్డి, ఎండీ ఉస్మాన్, చింతరామనాథం, అల్లెం వెంకన్న, శ్రీను, వాసంబిక్షపతి, సోషల్ మీడియా మండల ఇంచార్జీ గజ్జలరాజశేఖర్, తదితరులు



# ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిపిఎం పార్టీ జిల్లా**

**కార్యదర్శి బిరెడ్డి సాంబశివ**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



ఈనెల 20 న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే విరమించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ దేశంలో కార్మిక చట్టాల సవరణ చేస్తూ 12 గంటల పని దినాన్ని తీసుకురావడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. రైతు చట్టాల రద్దు చేశామని చెప్పి దొడ్డి దారిన మరోసారి రైతులపై భారం మోపడం కోసం కుట్ర చేస్తుందని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని కార్మికులకు కనీస భద్రత లేదని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని ధరలు పెరిగి ప్రజలు నిత్యవసర సరుకులు కొనుక్కోలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 20న దేశవ్యాప్తంగా అన్ని ఐక్య సంఘాల ఆధ్వర్యంలో హర్తాల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందుకోసం సిపిఎం ప్రజాసంఘాలు కార్మిక సంఘాలు 20న పనులు బంద్ పాటించి నిరసన తెలిపాలని సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పొదిళ్ల చిట్టి బాబు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, కడారి నాగరాజు , గోపిశెట్టి ఐలయ్య, వంక నాగేష్, కన్నోజు సదానందం, మడకం రాజు, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

## జాతర ఏర్పాట్ల పరిశీలన

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ ఆలయంలో ఈనెల 12 నుంచి వారం రోజులపాటు జాతర జరగనుండగా శనివారం ఎస్సై జక్కుల సతీష్, ట్రైనీ ఎస్సై జగదీశ్వర్ రెడ్డి లు జాతర ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు మంత్రి సీతక్క తో పాటు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు వచ్చే అవకాశాలు ఉండడంతో ముందు జాగ్రత్తగా ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్ మాట్లాడారు.. జాతరకు తరలివచ్చే భక్తుల కోసం సౌకర్యాలను కల్పించాలని ఉత్సవ కమిటీ చైర్మన్, తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజుకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తిశ్రద్ధలతో నాంచారమ్మ జాతరను జరుపుకోవాలని, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీలకు ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ములుగు జిల్లా అధ్యక్షుడు, కేతిరి బిక్షపతి, ఉత్సవ కమిటీ డైరెక్టర్లు పల్లకొండ భాస్కర్, రాజు, శ్రీనివాస్, మహేష్, సతీష్, పరమేష్, రైతులు గణేష్, రామకృష్ణ తదితరులున్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం లక్ష్మణ్ బాబు

*మంగపేట మే10, ప్రభాత వార్త.*



బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని కాకుల మర్రి ప్రదీప్ రావు అన్నారు. మంగపేట మండలంలోని నర్సింహసాగర్ గ్రామంలో దశదినకర్మలు హాజరై 20వేల రూపాయిల ఆర్థిక సహ యాన్ని అందించారు. బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పంపించిన 20వేల రూపాయిలు మృతుని కుటుంబానికి అందజేశారు. మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు, బెల్లి కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలు మాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చి 20వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసిన ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మీ నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, ములుగు జిల్లా నాయకులు అధ్యక్షులు ఎస్ కె కుర్బన్ ఆలీ, మేడారం మాజీ డైరెక్టర్, చిలకమర్రి రాజేందర్, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్, మండల యూత్ నాయకులు గౌని రమేష్, మండల నాయకులు పూజారి శ్రీనివాస్, దంతానపల్లి నరేందర్, అల్లే జనార్ధన్ ,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్, నర్సింహాసాగర్ గ్రామ యూత్ అధ్యక్షులు, పానుగంటి లవణ్ కుమార్ ,నర్సింహాసాగర్ గ్రామ నాయకులు, పోగు ఆదినారాయణ, అంతటి వెంకటేష్, జీగాట శ్రీనివాస్, నైనారాపు కేశవులు, కంద్ర వెంకటేశ్వర్లు, రేసు కుమార్, ఎంబటి సతీష్,


## వైభవంగా మల్లూరు బ్రహ్మోత్సవాలు

**శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం**

*మంగపేట మే10, ప్రభాత వార్త.*



మంగపేట మండలంలోని మల్లూరులో శ్రీ హేమాచల లక్ష్మీనృసింహా స్వామి ఆలయంలో గత 2రోజులుగా బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. స్వామి వారి



బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం. ఉదయం. 9గంట లకు అగ్ని ప్రతిష్టాపన. ధ్వజా రోహణం. సుదర్శనహోమం, గరుడా ప్రసాదం వినియోగం చేసిన అర్చకులు. భద్రాచలం సీతారామాచంద్రస్వామి దేవస్థానం మూరళీ కృష్ణమా చార్యుల బృందం మరియు ఈరోజు సాయంత్రం 6. గం.. లకు దేవతాహ్వానం . బేరిపూజ. బలిహారణ. నివేదన. తీర్థప్రసాద వినియోగం . సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి. సత్య నారాయణగారు ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ గారు. మరియు దేవస్థానం అర్చకులు. సిబ్బంది పాల్గొన్నారు.

## గొత్తెకోయగూడెంలో తాగునీటి సౌకర్యాలు

**మూడువిలేజిల్లో చేతి పంపుల ఏర్పాటు**

**వాటర్ క్యాన్లు సరఫరా**

**సేవలు అందిస్తున్న ఎంపి ఓ శ్రీదర్ రావు**

*తాడ్వాయి ప్రభాతవార్త మే 10*

మండలం పరిలోని పలుగ్రామాలలో, గొత్తెకోయ గిరిజనులు నివశిస్తున్న గూఢెంల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ తగుచర్యలు చేట్టారు. ఈక్రమంలో మంలంలోని ఊరట్టం గొత్తెగూడెం అన్నారం, గంగారం సమీపంలో గల గొత్తెలు నివశిస్తున్న ఏరియాల్లో చేతిపంపులు ఏర్పాటు చేస్తున్నారు ఆర్ డబ్ల్యూ ఎస్ మెకానిక్ లు సత్తెరెడ్డి, రవి ఈపనులను చేస్తున్నారు. కొన్ని ఏరియాల్లో వాటర్ క్యాన్లను సఫరాచేస్తూ, దాహంతీరుస్తున్నారు ఎం పి ఓ శ్రీదర్ రావు ఈపనులను పరశీలిస్తూ చేపిస్తున్నారు. వేసవీ ఎండలు బాగాపెరిగి ప్రజలు తాగునీటికోసం ఇబ్బందులు పడకుండా పనులను చేపిస్తూ ఆదుకుంటున్నారు బయ్యక్కపేట, నీలాలతోగు ముసలమ్మపెంట గూడెంలో మే నేలకు సరిపడే వాటర్ క్యాన్లు కొనుగోలు చేసి పంపిణిచేశారు. మండలం లో ఇంకా ఎక్కడెక్కడ తాగునీటి అవసరాలు ఏర్పడ్డాయె పరశీలిస్తూ సేవలందిస్తున్నారు ఎండతీవ్రత బాగాపెరిగినప్పటికి ఓర్చుకుంటు పనులు చేయించడం మామూలు విషయం కాదంటున్నారు. కలెక్టర్ ఆదేశాలను తు చ తప్పకుండా గ్రామాలలో పర్యటిస్తున్నారు.



# కనీసవేతన చట్టం అమలుచేయాలి

**- సీఐటీయూ జిల్లా నాయకులు**

**సత్రపల్లి సాంబశివరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 10 :*



ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతన చట్టం అమలుచేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక బీటీపీఎస్, 14, 16టైర్స్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్, హోండా, హీరో షోరూమ్‌లు, జీవీమాల్, పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. ఈ నెల 20న కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గని విజయవంతం చేయాలని కోరారు. హేమంతరావు, రవి, భిక్షపతి, శ్రీను, రమేష్, సాంబయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మే 10 ప్రభాతవార్త :*

తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వేశిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**- అభ్యర్థుల అర్హతలు..:** ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60శాతం మార్కులతోఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్)డిప్లొమా (సివిల్)బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత ఉండాలన్నారు.



**- దరఖాస్తు విధానం..:** దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025, మే 5 నుండి మే 17వరకు మీసేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ.100/ చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే).

**-ఫీజు వివరాలు..:** ఓసీ అభ్యర్థులకు రూ.10వేలు, బీసీ అభ్యర్థులకు రూ.5వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500 ఉంటుందని, లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్‌ని సద్వినియోగ పరుచుకోవాలని ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

*రఘునాథపల్లి, మే 10 ప్రభాతవార్త :*



రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం ఖిలా షాపూర్, జాఫర్‌గూడెం, అశ్వరావుపల్లి, వెల్ది, గోవర్ధనగిరిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి కొనుగోలుకు సంబందించిన రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంకు తేమశాతం రాగానే కొనుగోలు ప్రక్రియ మొదలవ్వాలని, ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని, సరిపడా టార్పాలిన్‌లను, గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి అనుగుణంగా లారీలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు, మండల తహసీల్దార్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో భోజన వితరణ

*జనగామ రూరల్, మే 10 ప్రభాతవార్త :*

ఐదేళ్లక్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రుని జ్ఞాపకార్థం మండలంలోని శామీర్‌పేటలోని కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంలో శనివారం భోజన వితరణ కార్యక్రమం చేపట్టారు. జనగామ మండలం మరిగడి పెద్దతండ (ఎం)కు చెందిన గుగులోతు రఘుపతి రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈసందర్భంగా అతని మిత్రులైన శ్రీ వాణి విద్యాలయంలో 2002-03 పదవ తరగతి మిత్రులు కలిసి జ్ఞాపకార్థంగా శామీర్పేటలోని కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మాడిపల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి మిత్రుడు రఘుపతి రోడ్డు ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరం మా మధ్యలో లేకపోవడం ఒక బాధగా మిగిలిపోయిందన్నారు. తనజ్ఞాపకార్థ కోసం ఏదో ఒకసేవా కార్యక్రమాలు చేయాలని 10వ తరగతి మిత్రబృందం అందరం కలిసి వృద్ధాశ్రమంలో భోజనం కార్యక్రమం చేపట్టడం జరిగిందని, వృద్ధులు కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఓల్డ్ ఏజ్ మేనేజర్ వారి బృందం, మృతుడు రఘుపతి తల్లి ధర్మమ్మ మిత్రులు పన్నీరు కరుణాకర్, గుగులోతు శ్రీను నాయక్, బనికె చంద్రశేఖర్, ఈర్ల పూర్ణ చందర్, కృష్ణ, సంపత్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## గాలిదుమారంతో ధ్వంసమైన ఇల్లు

*నర్మెట, మే 10 ప్రభాతవార్త :*



ఈదురుగాలులతో నర్మెట మండలం హనుమంతపురం శివారు లుంబియా తండాలో ఓ ఇల్లు ధ్వంసమైంది. శుక్రవారం సాయంత్రం వీచిన గాలి దుమారానికి మాలోత్ మోహన్ ఇంటిపై కప్పు రేకులు కొట్టుకొని పోగా తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతోపాటు ఇంట్లోని వంటసామాగ్రి, సామాను, టీవీ ధ్వంసమయ్యాయి. నిరుపేద కిషన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, తండావాసులు కోరారు.

## ఎన్సిసి ఆర్మీ విభాగం క్యాడేట్లకు అభినందన

*ఎడ్యుకేషన్ కేయూ, మే 10 ప్రభాతవార్త :*




2025ఎన్సిసి క్యాంపు నుండి వచ్చిన 30మంది ఆర్ట్స్ కళాశాల క్యాడర్‌ను శనివారం అభినందించారు. ఈనెల ఒకటో తేదీ నుండి 10వ తేదీ వరకు గ్రీన్ వుడ్ పాఠశాల హసన్పర్తిలో 10వ బెటాలియన్ ఎన్సిసి వరంగల్ తెలంగాణ వారు నిర్వహించిన ఏటిసి వార్షిక శిక్షణ క్యాంపుకు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్యాడేట్స్ పలు విభాగాలలో పాల్గొని క్రమశిక్షణ దేశభక్తి పుణికిపుచ్చుకొని, డ్రిల్ మ్యాప్ రీడింగ్, ఫైరింగ్, అబ్స్టాకిల్స్ మొదలగు వాటిలో శిక్షణ తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా క్యాంపులో వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన ఆర్ట్స్ కళాశాల క్యాడేట్స్ ఉత్తమ అబ్స్టాయికల్ విభాగంలో సాయి చందన, జీవన్ కుమార్, ఉత్తమ డ్రిల్‌లో వెంకటరమణ, టగ్ ఆఫ్ వార్ లో మొదటి స్థానం సాధించిన క్యాడెట్లు స్రవంతి, వెంకటరమణ, మోనిక, మొదలగువారు ఉన్నారు. ఈ సందర్భంగా క్యాంపు నుండి విజయం సాధించి వచ్చిన క్రెడిట్ ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి దేశభక్తి క్రమశిక్షణ మంచి విలువలతో కూడిన పౌరులుగా తయారు కావాలని అందుకు కళాశాలలో ఉన్న ఎన్సిసిని ఉపయోగించుకొని గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆశించారు. వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ గారు మరియు కళాశాల ఎన్సిసి ఆర్మీ విభాగము అధికారి, లెఫ్టినెంట్ డా.స్వామి శాడ అభినందించారు. మున్ముందు ఎన్నో క్యాంప్స్‌లో పాల్గొని దేశభక్తి క్రమశిక్షణ ఉత్తమ వ్యక్తిత్వం అలవర్చుకొని భరతమాత సేవలో ముందుండే విధంగా క్యాడేట్స్ తయారు కావాలని ఈ సందర్భంగా ఆశించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**- ఒకరి పరిస్థితి విషమం**

*బచ్చన్నపేట, మే 10 ప్రభాతవార్త :*





పెళ్లి వేడుకలకు వచ్చిరోడ్డు ప్రమాదంలో కారు అదుపుతప్పి బోల్తాపడగా ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడగా వారిలో ఒకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన బచ్చన్నపేట మండలం పోచన్నపేట రహదారిలో నెలకొంది. సంఘటనకు సంబంధించి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన వివాహం లిమ్రాగార్డెన్‌లో నిర్వహించగా ఈ వివాహానికి హైదరాబాదు నుండి అద్దెకు షిఫ్ట్ కారు తీసుకొని గౌతమ్, శ్రీకాంత్, అఖిల్‌లు వివాహానికి హాజరయ్యారు. లిమ్రాగార్డెన్ నుండి బచ్చన్నపేట సెంటర్‌కు వచ్చి తిరిగి గార్డెనుకు వస్తున్న క్రమంలో కారు అదుపుతప్పి కల్వర్టుకింద ఉన్న రాయిని ఢీ కొట్టింది. దీంతో కారు బోల్తా పడగా కారు కింద యువకుడు పేర్ని గౌతమ్ (19) పడిపోగా, గౌతమ్ సోదరుడు అఖిల్ తీవ్రంగా గాయాలుఅయ్యాయని, అలాగే మరొకరు దేవరాయ శ్రీకాంత్‌కు గాయాలు అయ్యాయని తెలిపారు. కాగా, సంఘటన చూసిన ప్రయాణికులు 100కు ఫోన్ చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్ ద్వారా గాయపడిన ముగ్గురిని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇందులో తీవ్రంగా గాయపడిన పేర్ని గౌతమ్ ఆస్పత్రికి చేరుకోగానే మృతి చెందగా, మరో యువకుడు అఖిల్ తీవ్రంగా గాయాలతో పరిస్థితి విషమంగా ఉండగా, మరో యువకుడు దేవరాయ శ్రీకాంత్ స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. క్షతగాత్రులు అఖిల్, శ్రీకాంత్‌లను హైదరాబాదులోని నీలిమ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంలో మృతుడి తల్లిదండ్రులు ఉమ-దేవేందర్‌లు తమ కుమారుడు మృతికి కారుడ్రైవర్ అజాగ్రత్తనే కారణమని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని మా కుటుంబానికి న్యాయం చేయాలని చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎస్కే హమీద్, ట్రైనింగ్ ఎస్ఐ గోవర్ధన్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## లోక్ అదాలత్‌లో చెక్‌బౌన్స్‌కేసుల పరిష్కారం

*జనగామ, మే 10 ప్రభాతవార్త :*



జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ తెలిపిన వివరాల ప్రకారం జూన్ 9వ తారీకు నుండి 14వ తారీకు వరకు చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడునని పారా లీగల్ వాలంటీర్ మంద చంద్రయ్య తరిగొప్పుల మండలకేంద్రంలో శనివారం దండోరా వేయించి ప్రజలకు తెలియచేశారు. ఈ సదవకాశాన్ని కక్షిదారులందరూ ఉపయోగించుకోగలరని ఈ సందర్భంగా కోరారు.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

### -ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

### పోస్టర్ ఆవిష్కరణ

కాటారం, మే 10, ప్రభాతవార్త

కార్మిక వ్యతిరేఖ నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిఐటియు పిలుపునిచ్చిందని, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, సంఘాల పిలుపు మేరకు కాటారం మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బంధు సాయిలు మాట్లాడుతూ..ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని, ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందన్నారు. సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం 20న జరిగే సమ్మెకు సమయత్వం కావాలని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తున్నదన్నారు. కార్మిక వర్గం




సమరశీల పోరాటల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడుల అమలు ఐదు సంవత్సరాల ఆలస్యమైనా ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలులోకి తెస్తున్నారన్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని, సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నదన్నారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్‌ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించిందన్నారు. ఉమ్మడి బేర సారాల హక్కులను తొలగించి వాటిని బిఎన్ఎస్ చట్టం ద్వారా నాన్ బెయిలబుల్ కేసులుగా మార్చడం, పని స్థలాల వద్ద గేటు మీటింగులు, కరపత్రాల పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ తుంగలోకి తొక్కుతున్నారన్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటీట్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడులు రూపొందించారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మె హక్కు నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడుల ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అందుకే నాలుగు లేబర్ కోడులని తిప్పికొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, సిఐటియు జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సురేందర్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# ఫ్రీజింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలి

### -దళితబంధు సాధన సమితి

### జిల్లా అధ్యక్షులు నముండ్ల సంపత్

కాటారం, మే 10, ప్రభాతవార్త

ఫ్రీజింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలని కోరుతూ శనివారం కాటారం సబ్ డివిజన్ పరిధిలో ధళితబంధు సాధన సమితి ఆద్వర్యంలో సమావేశంను నిర్వహించారు. ఈనెల 15న సిఎం రాకను స్వాగతిస్తు సమస్యను కూడ వారికి తెలియజేస్తున్నమన్నారు. పద్దేనిమిది నెలలుగా రాష్ట్ర సచివాలయం ప్రజావాణి, జిల్లా



ప్రజావాణి, మంత్రులకు ఉన్నత అధికారులకు విజ్ఞప్తులు తెలియాజేయడం జరిగిందన్నారు. ప్రతి దళిత కుటుంబానికి ధళిత బంధు లేదా అంబేద్కర్ అభయా హస్తం ఇవ్వలని, ఫ్రీజీంగ్‌లో ఉన్న ధళితబంధు నిధులు విడుధల చేయలని, పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయాలని పలుమార్లు తెలియజేసినా స్పందన లేదన్నారు. రాష్ట ముఖ్యమంత్రి పర్యటన సంధర్భంగా నైనా శుభవార్త తేలిపి దళిత కుంటుబాలలో వెలుగులు నింపాలని కోరుతుతున్నామన్నారు. లేని పక్షంలో సిఎం రాకను అడ్డుకుంటామని తేలియాజేస్తున్నవన్నారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి జిల్లా అధ్యక్షులు నముండ్ల సంపత్ మహరాజ్, బొబ్బిలి వెంకన్న, పులి రామన్న, రాజేందర్, ముత్తన్న, సదువలి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### -ఆదివాసీ గిరిజన సంఘం

### జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

కాటారం, మే 10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామంలో గుండం సాగర్‌పై ఆదిపత్య కులం చేసిన దాడి అందరికీ తెలిసిందే. వివరాల్లోకి వెళ్తే..గత వారం రోజుల క్రితం మహా ముత్తారం మండలం బోర్లగూడెం గ్రామం ఎస్టీ నాయక పోడు తెగకు చెందిన గుండం సాగర్‌పై అదే గ్రామం బీసీ గౌడ కులానికి చెందిన మోడెం నరసయ్య, మోడెం గణేష్, మోడెం మహేష్, మోడెం వసంతలు పథకం ప్రకారం పబ్లిక్ మధ్యలో విపరీతంగా కొట్టి అవమానపరచడం జరిగిందని తెలిపారు. తీవ్రమైన గాయాలై రక్తంతో తడిసి సాగర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కోసమని వెళ్ళగా కనీసం మానవత్వం చూపకుండా వ్యవహరించడం జరిగిందని అన్నారు. సాగర్‌పై జరిగిన దాడిని అవమాన పరుస్తూ కుల ఆధారంగా జరిగిన దాడి నిజమేనని విచారణలో నిర్ధారణ అయినప్పటికీ, ఒక ఆధిపత్య కులం ఉద్దేశపూర్వకంగా జరిపిన దాడిగా పరిగణించకుండా సాధారణ కేసుగా రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో తీసుకున్న ఫిర్యాదులో కానీ, వారు రిజిస్టర్ చేసిన ఎఫ్ఐఆర్‌లో గాని పరిశీలిస్తే ఎక్కడ కూడా దాడి చేసిన వారి కులాన్ని నమోదు చేయలేదన్నారు. దీనిని బట్టే రాజకీయ నాయకుల ఒత్తిళ్ల వల్ల ఈ కేసుని నీరుగార్చారని విధితమవుతుందన్నారు. ఈ విషయంపై



శనివారం కాటారం డిఎస్పీని కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించి, దాడి చేసిన నిందితులను ఖచ్చితంగా శిక్షి ంచాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై డిఎస్పి దాడికి సంబంధించిన పూర్వపరాలు తెలుసుకొని సానుకూలంగా స్పందిస్తూ జరిగిన దాడికి అట్రాసిటీ నమోదు చేసే అర్హత ఉంది అంటూ, ఖచ్చితంగా బాధితునికి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. డిఎస్పిని కలిసిన వారిలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు రామినేని సురేందర్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, బాధితులు తదితరులు ఉన్నారు.

# వరంగల్ వార్త

## దృష్టి రథం ప్రారంభించిన : అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి

భీమదేవరపల్లి మే 10 ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో దృష్టి రథం ను మాజీ ఎమ్మెల్యే ఎం సి ఆర్ సి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం రోజున భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ కొత్తకొండ గ్రామాలలో ఐకాన్ శరత్ మ్యాక్స్ విజన్ సెంటర్, ముల్కనూర్ సొసైటీ ఆధ్వర్యంలో దృష్టి రథం కార్యక్రమం ను ప్రారంభించిన అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడేవారు సంఘం పరిధిలో ఉన్న ముల్కనూర్ పట్టకుండా లో ఏర్పాటు చేసిన రిజెన్ సెంటర్లను వినియోగించుకొని కంటి సమస్యలపై అవగాహన పొందాలని కోరారు. ఐకాన్ కార్యదర్శి డాక్టర్ స్వప్న సమంత మాట్లాడుతూ వారికి సాంకేతిక పరికరాలతో ఉత్తమమైన వైద్యం అందించడానికి వైద్యులు కృషి చేయాలని కంటి సమస్యల పై బాధితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ బాబు డాక్టర్ సంజన జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి సంఘ ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సభ్యులు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తాం

### "ఇల్లందుల శోభన్ బాబు...భారత్ చైనా మిత్రమండలి

ప్రభాతవార్త ఎల్కతుర్తి..

మండల కేంద్రంలో ఇల్లందుల శోభన్ బాబు మాట్లాడుతూ .. భారత్ - పాక్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ సమావేశం అనంతరం సమావేశంలో పాల్గొన్నట్లు వారన్నారు . భారత్‌పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా కానీ చైనా వ్యతిరేకిస్తుందంటూ ఆయన స్పష్టం చేశారు. సరిహద్దు దేశాలలో శాంతి నెలకొనాలని ఆకాక్షి ంచారు. పొరుగు దేశాలైన భారత్‌పాక్ అంతర్జాతీయ చట్టాలను పాటిస్తూ శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని కోరారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి.. అంతర్జాతీయ సమాజంతో కలిసి.. నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

### బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్

బయ్యారం,ప్రభాత వార్త,మే 10.

ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష ్యంగా భారత సాయుధ దళాలు జరుపుతున్న యుద్ధాన్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడితో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని,ఆ బాధతో దేశం మొత్తం కన్నీరు పెట్టుకుందని అన్నారు.ఆ దాడికి ప్రతీకారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్థావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడులకు పాల్పడటం చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారని అన్నారు. భారత్,పాక్ దేశాల మధ్య జరిగిన భీకర యుద్ధంలో తెలుగు జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని,సాయుధ దళాల పోరాట పటిమ దేశ ప్రజలకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు.భారత సైన్యం చేతిలో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో అంతం కావాలని ఆకాంక్షి ంచారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరిగితే సహించేది లేదు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- చందుర్తి మండలంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ**

చందుర్తి మే 10 ప్రభాత వార్త:





ధాన్యం కొనుగోళ్ల లో జాప్యం జరిగితే సహించేది లేదని,కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.చందుర్తి మండలంలో మూడపల్లి, చందుర్తి, మర్రిగడ్డ, మల్యాల, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి. ధాన్యం కొనుగోళ్ల తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడారు.లారీల కాంట్రాక్టర్ లు ప్రతి సెంటర్ కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు, లారీల సరఫరాలో జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు ఉంటాయని మిల్లర్లను, లారీ కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.రైతులు ఆందోళన చెందవద్దుకొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎం లు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ శేషాద్రి, ఐకేపీ ఏపీఎం రజిత సిబ్బంది, సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని రూరల్ ప్రభాతవార్త:



జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు.నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీ లించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసి తులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని అధికా రులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహ సిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

బోయినిపల్లి, ప్రభాత వార్త:



గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామాల్లో ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. బోయినిపల్లి మండలం గుండన్నపల్లిలో 8 లక్షల రూపాయల నిధులతో సిసి రహదారి శంకుస్థాపన చేశారు. అలాగే స్తంభంపల్లి గ్రామంలో ఎండోమెంట్ ఆధ్వర్యంలో నిర్మించబోయే సుగ్రీవ ఆలయ నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి సంబంధిత మంత్రితో మాట్లాడి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తానని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంధ వ్యక్తి కన్నం ప్రభాకర్ జీవనోపాధి కోసం రూ. 50,000 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రతి వాడకు సిసి రహదారి నిర్మాణమే లక్ష్యంగా మండలంలో అనేక గ్రామాల్లో మూడు కోట్ల 10 లక్షలతో సిసి రహదారులు మంజూరు చేశామని, అలాగే కొండపోచమ్మ ఆలయనికి దారి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రాగానే 50 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని మోడల్ స్కూలుకు గత ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా పోయలేదని, బోయినిపల్లి, కొదురుపాక వెళ్లే డబుల్ రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు 25 లక్షలతో సిసి రోడ్డు రహదారి నిర్మాణం చేశామని గుర్తు చేశారు. సిఆర్ఆర్ గ్రాంట్ ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ ద్వారా మండలానికి ఒక కోటి 60 లక్షలు మంజూరు చేశామని, ఈ నిధులతో మండలంలోని 23 గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం త్వరలో చేపడతామని తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. అక్కడ ఉన్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించి దగ్గరికి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్, మాజీ ఎంపిటిసి అక్కనపల్లి ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు సాంబలక్ష్మిరాజం, ఏనుగుల కనకయ్య, మమ్మద్, కొప్పుల నగేష్, రాజేష్, ప్రవీణ్, గోపాల్, సువిన్, కైలాసం, మెరుపుల మహేష్, మధు, లక్ష్మణ్, నాగుల వంశీ, రాజు, స్వామి, అజయ్, రమేష్, వెంకటేష్, మైపాల్ రెడ్డి, పిట్టల రమేష్, నల్ల మోహన్, రఫీ ఖాన్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ధర్మపురికి చేరుకున్న ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి రాజనర్సింహ

ధర్మపురి, ప్రభాతవార్త:





ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నృసింహ నవరాత్రోత్స వాల్లో భాగంగా ఆదివారం నిర్వహిం చనున్న స్వామివారి జయంతి వేడుకల్లో పాల్గొనడానికి రాష్ట్ర ఆరోగ్య,వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం రాత్రి ధర్మపురికి చేరుకున్నారు. ధర్మపురి క్షేత్రానికి ఆయన చేరుకోగానే ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లు కలిసి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక లక్ష్మీ ్మ నరసింహ గార్డెన్ లో శనివారం రాత్రి బస చేయగా, ఆదివారం ఉదయం శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని స్వామి వారి జయంతి వేడుకల్లో పాల్గొంటారు.

# ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

**-భారత రక్షక దళాలకు మద్దతుగా పాత్రికేయుల సంఘీభావ ర్యాలీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






జమ్మూ కాశ్మీర్ పహెల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాద మూకలు 26 మంది అమాయకులను అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన అనంతరం మన భారత వీర జవాన్లు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టు పెట్టేందుకు చేస్తున్న వీరోచిత పోరాటానికి మద్దతుగా జగిత్యాల పాత్రికేయులు శనివారం సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. జాతీయ జెండాలను చేతిలో పట్టుకొని జిల్లా కేంద్రంలోని తాహసిల్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాతను కీర్తిస్తూ.. మన రక్షక దళాల వీరత్వాన్ని పొగడుతూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ గత 70 సంవత్స రాలుగా పక్కలో బల్లెం గా మారిన పాకిస్తాన్ భారతదేశ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ఎన్నో మార్లు ప్రయత్నం చేసిందన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్స హిస్తూ దేశంలో ఎంతోమంది అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకుందన్నారు. శాంతికాముకులైన భారతదేశ ప్రజలు పాకిస్థాన్ కు స్నేహ హస్తాన్ని చాచినప్పటికీ పాకిస్తాన్ తన వంకర బుద్ధిని మార్చుకోకుండా పదేపదే మన దేశం పైకి దాడులకు తెగబడడాన్ని తీవ్రంగా ఖండించారు. రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత ప్రభుత్వానికి, మన వీర జవాన్లకు మద్దతు తెలపడం కనీస బాధ్యతగా గుర్తించి జగిత్యాల పాత్రికేయుల పక్షాన సంఘీభావ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. దేశ ప్రజలందరూ కుల, మత, ప్రాంత విభేదాలు విడనాడి భారత ప్రభుత్వానికి, సైన్యానికి మద్దతు తెలిపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రగతి చక్రం అందుకున్న నర్సంపేట డిపో ఉద్యోగులు

నర్సంపేట, మే 10, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రిజియన్ మేనేజర్ విజయభాను ఆధ్వర్యంలో నాల్గవ త్రైమాసిక ప్రగతి చక్రమం అవార్డుల కార్యక్రమం తొర్రూరు డిపోలో నిర్వహించారు. నర్సంపేట డిపోకి చెందిన ఉద్యోగులు హరిసింగ్, ఎన్ఎన్‌రావ్, ఎన్ఎస్‌పాణి,పివి రావ్, మహేష్‌లు ఇందన పొదుపు, ఎక్కువ ఆదాయం తీసుకువచ్చి డిపో ఆధాయానికి కృషి చేసినందుకు ఆర్ఎం మెమొంటో, క్యాష్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి మట్లాడుతూ అవార్డులు అందుకున్న నర్సంపేట డిపో ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి మిగతా ఉద్యోగులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటి ఆర్ఎం(ఓ.అండ్.ఎం) భానుకిరణ్, మహేష్‌కుమార్, నర్సంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, ఎంఎఫ్ ప్రభాకర్, స్లేట్ వార్డెన్ బాలు, ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సంపేట ఏసీపీగా రవీందర్‌రెడ్డి

నర్సంపేట, మే 10, ప్రభాతవార్త

నర్సంపేట ఏసిపిగా పున్నం రవీందర్‌రెడ్డి శనివారం విధుల్లో చేరారు ఇంతకాలం ఇక్కడ పనిచేసిన ఏసిపి కిరణ్‌కుమార్ బదిలీకాగా ఆయన స్థానంలో హైదరాబాద్ నుంచి రవీందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజల సహకారం అవసరం ఉంటుందని నిత్యం ప్రజల కోసం పనిచేసే పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా బాధితులు నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు.

## బాదితునికి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ పరామర్శ

దుగ్గొండి, మే 10, ప్రభాతవార్త



మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రామ్‌రాజ్ విద్యుద్ఘాతంలో గాయాలపాలైన హన్మకొండ అజర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ పరామర్శించారు. ఎలా జరిగింది. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామ్‌రాజ్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. తాను అండగా నటబడుతానన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, హన్మకొండ జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు బస్స మల్లేషం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి, ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, తుమ్మలపల్లి మహేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్పస్వామి వేడుకలు

### -బీరప్పస్వామి ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, మే 10, ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావిలో బీరప్పస్వామి దేవాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం పాటుపడు తామన్నారు. నర్సంపేట కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, చుక్క రమేష్, దంజ్యానాయక్, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మట్ట రాజు, అన్న లింగన్న, ద్యాగం శివాజీ, భరత్‌రెడ్డి, అమ్మకుమారస్వామి, రాజ్‌కుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, మే 10, ప్రభాతవార్త



గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం శ్రమించాలని ఎంసిపిఐయు పార్టీ డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్ అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో శనివారం ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటుపడుతారన్నారు. నైజాం నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. మే 12న మచ్చాపూర్ ఓంకార్ స్మారక స్థూపం వద్ద శతజయంతి వార్షికోత్సవ ప్రారంభసభ జరుగుతుందన్నారు. గ్రామాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గటిక కోటేశ్వర్, సిరిబొమ్మల భాస్కర్, పేరబోయిన ఐలోని, కొమురయ్య, మొగిళి, లాల్ మహ్మద్, చందర్‌రావు, అక్బర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల విద్యా స్థాయిని పెంచాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 10 ప్రభాతవార్త :



బలహీనవర్గాల విద్యా స్థాయిని పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి ఒక నివేదికను అందజేశామని బీసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ తండు నాగయ్య తెలియజేసినారు. హైదరాబాద్ ఎడ్యుకేషన్ కమిషన్ కార్యాలయంలో జరిగిన ఎడ్యుకేషనల్ స్టేటస్ ఆఫ్ బీసీస్ ఇన్ తెలంగాణ అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పాల్గొన్న డాక్టర్ శేషు డాక్టర్ నాగయ్య తెలంగాణ రాష్ట్రంలో బీసీల విద్యాస్థాయి, విద్యా విషయాలలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యాస్థాయిని పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య, ప్రొఫెషనల్, సాంకేతిక విద్యలలో బీసీల విద్యా స్థాయిని పెంచడానికి చెప్పటాల్సిన చర్యలపై కమిషన్‌కి నివేదిక అందజేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాన్ని ఆంక్షలు లేకుండా అమలు చేయాలని పూలే విదేశీ విద్యా జ్యోతి లాంటి పథకం ద్వారా లబ్ది పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రాథమిక విద్యలో డ్రాప్ ఔట్ ని తగ్గించాలని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలను క్రోడీకరించి బలహీన వర్గాల విద్యా స్థాయిని పెంచటానికి కమిషన్ పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుందని తెలియజేశారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

రుద్రంపూర్, మే 10 - ప్రభాతవార్త:

రుద్రంపూర్ నందు. 7ఇంక్లైన్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామీవారి కళ్యాణం సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంతోమంది ధాతలు సహకాస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెల సజావుగా జరగడానికి, ముఖ్యంగా ఆలయ కమిటీ సభ్యులు. పీవీకే 5 షాఫ్ట్ మేనేజర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.






## సమాజ సేవలో ఎన్‌సిసి వాలంటీర్లు కీలకం

నర్సంపేట, మే 10, ప్రభాతవార్త



సమాజ సేవలో ఎన్‌సిసి వాలంటీర్ల పాత్ర కీలకమని గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అన్నారు. గీతాంజలి డీజీ స్కూల్ నుంచి 25మంది విద్యార్థులు హసన్‌పర్తి మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పది రోజుల పాటు ఎన్‌సిసి 10(టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ రామదురై ఆదేశాల మేరకు వేసవి కాల శిక్షణా శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా గీతాంజలి డిజీ స్కూల్‌లో ఎన్‌సిసి విద్యార్థులను చైర్మన్ సుబ్బారావు అభినందించారు. ఎన్‌సిసిలో పనిచేస్తున్న విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. వేసవి శిక్షణ తరగతులు డిప్యూటి సబేదార్ జయరాంసింగ్, ప్రేమ్‌చౌరాసియా, బెటాలియన్ హవల్దార్ సందీప్, లెఫ్టినెంట్ విష్ణు సువర్ధన్‌రెడ్డి, రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డిజీ ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్, ఎన్‌సిసి సిక్ కేర్ టేకర్ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధిలో మహిళలు పురోగతి సాధించాలి

నర్సంపేట, మే 10, ప్రభాతవార్త



చిన్న చిన్న మొత్తాల్లో పొదుపులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధిలో మహిళలు ముందంజలో ఉండవచ్చని కళాభారతి మహిళా పొదుపు సంఘం అధ్యక్షురాలు లింగాల శ్రీదేవి అన్నారు. శనివారం పొదుపు సంఘం 31వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించాలంటే పొదుపులను అభివృద్ధి చేసుకోవాలని, సంఘం ద్వారా వచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, తిరిగి సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వసంతకుమారి, ఆవుల విజయలక్ష్మి, కాజీపేట అనిత, బండారి అనిత, మంద అనిత, ఆకారపు మంజుల, ముత్యం, కవిత, దాన్యం పద్మావతి, దూలం సుజాత, కొత్త సిందూర, జట్టబోయిన సరిత, ఘనకులు మల్లెల సుభాషిని,వంగపండ్ల కృష్ణవేణి, ఇతర సంఘాల అధ్యక్షులు ఘనకులు శ్రీదేవి, రమాదేవి, శారద తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, మే 10, ప్రభాతవార్త



మండలంలోని నారాయణతండాకు చెందిన బానోతు సారంగం సుగుణ దంపతుల కుమారుడు సురేష్-ప్రసన్న వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు పల్లాటి జైపాల్‌రెడ్డి, మాలోతు చంద్రునాయక్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, సమ్మయ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



*కోల్ బెల్ట్, మే10, ప్రభాతవార్త*

జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు,అసోసియేషన్ల పిలుపుమేరకు ఈనెల 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు కోరారు. సిపిఎం నాయకులు చెన్నూరు రమేష్ ఆధ్వర్యంలో, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందనీ అన్నారు. సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందాని, ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మే 20న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలులోకి తెస్తున్నారు 12 చట్టబద్ధం చేస్తున్నారు. సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించింది. ఉమ్మడి బేర సారాల హక్కులను తొలగించి వాటిని బి.ఎన్.ఎస్ చట్టం ద్వారా నాన్ బెయిలబుల్ కేసులుగా మార్చడం, పని స్థలాల వద్ద గేటు మీటింగ్లు కరపత్రాల పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ తుంగలోకి తొక్కుతున్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం, కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడులు రూపొందించారు. కార్మికుల సమ్మె హక్కు నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడుల ద్వారా కల్పించి, కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు అందుకే నాలుగు లేబర్ కోడులని తిప్పికొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్, నాయకులు సిహెచ్ రవికుమార్ రాజేందర్ ఆకుల రవి లతోపాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు ..

# సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ

*కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:*

సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని శనివారము ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి విచ్చేసారు. డైరక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పా) పి పి కే.వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛంతో ఆయనకు స్వాగతం పలికారు.ఈ సంధర్భముగా ఎంపీ రఘురామి రెడ్డి డైరక్టర్(పా)తో నూతన బొగ్గు గనుల ప్రారంభం, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు సరిపడా డాక్టర్ల నియామకం, ఉద్యోగులకు కావలసిన ఇతర సౌకర్యాల



కల్పనపై , సింగరేణి సిఎస్ఆర్ నిధుల ద్వారా సమీప గ్రామాలలో చేసే రోడ్లు, లైటింగ్



మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అదే విధముగా యజమాన్యం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి డైరక్టర్(పా) వెంకటేశ్వర్లు ఖమ్మం ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమం ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్లు పీతాంబరరావు, ఎండి.రజాక్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు అందజేయు కార్యక్రమం

*కోల్ బెల్ట్, మే 10, ప్రభాతవార్త*

భూపాలపల్లి జి యం కార్యాలయంలో సింగరేణి సంస్థలో నూతనముగా చేరిన 21మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలియజేశారు . అనంతరం జి యం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ – అంకిత భావంతో పనిచేయాలని కోరారు. సంస్థలో చేరుతున్న మీరందరూ క్రమశిక్షణతో పనిచేయాలని కోరడం జరిగింది. మహిళా కార్మికులు భూగర్భ గనులలో విధులు నిర్వహించడానికి సంసిద్ధంగా ఉండాలని సంస్థలో యువ శక్తి పెరుగుతుందని రక్షణ తో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. సంస్థలో చేరిన మొదటి రోజే ఒక నిర్దేశితమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య



సాధనకై పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. కష్టపడితేనే సుఖపడగలమని తెలియజేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలో ఉద్యోగం పొందడం అదృష్టంగా భావించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే చెడు వ్యసనలకు దూరముగా ఉంటూ కుటుంభ సభ్యులతో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించాలని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మీ యొక్క తల్లి తండ్రుల త్యాగాలను వృధా కానివ్వకుండా క్రమశిక్షణతో ఒకే ఒకె కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం అనే నినాదంతో సీనియర్ ఉద్యోగులతో కలిసిమెలిసి పనిని నేర్చుకుంటూ రక్షాణాతో కూడుకున్న ఉత్పత్తికి పాటుపడాలని కోరారు. అలాగే విధ్యావంతులైన మీరు మీ పనితనాన్ని కనబరుచుతూ నాగాలు వద్దు డ్యూటీయే ముద్దు అనే నినాదాన్ని మదిలో పెట్టుకొని గైర్హాజర్లకు దూరంగా ఉంటూ ఎన్నో ఉన్నత పదవులకోసం శ్రమించాలని జి యం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి , ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర ,ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సెక్యూరిటీ అఫీసర్ మురళీ మోహన్ , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, గుర్తింపు సంఘం నాయకులు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ కమిటి మెంబర్ బొడ్డు అశోక్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# క్రీడల్లో గెలుపు ఓటమీలు సహజం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## సిసిఎల్ త్రీ విజేతలకు బహుమతులు అందజేత

*చిట్యాల మే 9 ప్రభాతవార్త :*



క్రీడల్లో గెలుపు ఓటమీలు సహజమని, నేటి ఓటమిని రేపటి గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో గత నెల రోజులుగా జిల్లా స్థాయి జి ఎస్ ఆర్ సి సి ఎల్ త్రీ క్రికెట్ క్రీడలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో క్రికెట్ క్రీడల్లో విజయం సాధించిన జట్లకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి టైటాన్స్ భూపాలపల్లి రూ లక్ష తో పాటు కప్ గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి రాయల్ 11 చిట్యాల నిలువగా రూ 50 వేల తో పాటు కప్ గెలుచుకున్నారు. ఎమ్మెల్యే వారికి బహుమతులు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం దృఢ సంకల్పంతో పని చేస్తూ , అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు ప్రతిరోజు 18 గంటలు పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు, రాజీవ్ యువశక్తి పథకంలో ఎలాంటి అవినీతి అక్రమాలు చోటు చేసుకోకుండా అర్హులకే సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడ నిర్వాణ అధ్యక్షులు వేల్పు ల రాజ్ కుమార్, జిల్లా మండల నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, నాయకులు చిలకల రాయకొమురు, దబ్బట అనిల్, కట్కూర్ నరేందర్, ఇరుకులపాటి పూర్ణచంద్రరావు, పుల్లూరు సతీష్, అప్పం కిషన్ ,శిరుప అనిల్ కుమార్, యూత్ మండల గంగాధరి రవీందర్ , అల్లం రాజు, సర్వ శరత్ కుమార్,మహేందర్ క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు,

# యుద్ధానికి సిద్ధం

## మాజీ సైనికులు

*భూపాలపల్లి రూరల్, మార్చి 10, ప్రభాతవార్త :*



యుద్ధానికి సిద్ధమని ఆర్మీలో పనిచేసి రిటైర్డ్ అయిన సైనికులు భూపాలపల్లి జిల్లా రిటైర్డ్ ఆర్మీ సైనికులు ప్రకటించారు.. మాజీ సైనికుడు సురేష్ కుమార్ మాట్లాడుతూ బార్డర్లో ఎలాంటి యుద్ధం వచ్చిన మాజీ సైనికులుగా ముందుంటామనీ మాజీ సైనికులు ఒక ప్రకటనలో తెలియజేశారు

# పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపుపై ఉద్యోగులకు శిక్షణ

*కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:*

సింగరేణి డైరక్టర్ (పా)అండ్ పి పి కే.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిఎం(హెచ్ఆర్డి) జి.రఘుపతి ఆధ్వర్యంలో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల అంతర్గత ఫిర్యాధుల కమిటీ అధికారులకు, సిబ్బందికి శనివారం నాడు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్లో హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా, విశాఖపట్నం ప్రొఫెసర్ వి.పార్వతీశం పాల్గొని ఒక్క రోజు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ తరగతులలో శిక్షణా కార్యక్రమంలో సెక్షన్4(1) ప్రకారం మహిళలు తమ పని ప్రదేశాలలో ఎదుర్కొనే లైంగిక వేదింపులు నివారణ, పరిష్కారం మొదలుగు అంశాలపై సంబంధించిన అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేస్ స్టడీస్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డి డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, కొత్తగూడెం రీజియన్ లోని అంతర్గత ఫిర్యాధుల కమిటీ అధికారులు మరియు సిబ్బంధి, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ కే.సందీప్ లు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లపై రౌడీషీట్ ఎత్తివేత

## డిఎస్పీ తిరుపతి రావు



*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాత వార్త:* మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగిన ప్రశాంతవంతమైన జీవితం గడుపుతున్న 28 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ।శీళీ గారి ఆదేశాలమేరకు తొలగించినట్లుగా డిఎస్పీ తిరుపతి రావు ప్రకటించారు. శనివారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన రౌడీ షీట్ల తొలగించపు మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎస్పీ మాట్లాడుతూ నెల రోజుల పాటు కసరత్తు చేసి రౌడీ షీట్ల తొలగించి నట్లు తెలిపారు. రౌడీషీటర్ల ప్రస్తుత జీవనవిధానంపై సంబంధిత స్టేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపి రౌడీషీట్ తొలగింపు జాబితాను రూపొందించారన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా సాధారణ జీవితం గడుపుతున్న వారిపై రౌడీ షీట్లను ఎత్తివేస్తున్నట్లు తెలిపారు. సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీ షీట్లను ఎత్తివేశామని ఎస్పీ తెలిపినట్లుగా డిఎస్పీ వివరించారు. ఎవరైనా నేరాలకు పాల్పడుతూ, ప్రజా జీవనానికి ఇబ్బంది కలిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్లు తెరుస్తామని, అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇక గత కొద్దికాలంగా రౌడీషీటర్లుగా గుర్తింపబడిన వ్యక్తులు సత్ప్రవర్తనతో జీవితాన్ని కొనసాగిస్తూ ఎలాంటి నేరాలకు పాల్పడకపోవడాన్ని గుర్తించడం జరిగిందని అందుకే ఇలాంటి 28మంది పై రౌడీషీట్ తొలగింపు చేశామని చెప్పారు. రౌడీషీట్ తొలగించబడిన వ్యక్తులు భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు . అలాగే ఏదైనా,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు అందించి సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఆదే విధంగా వీరిని చూసి మిగితా వారిలో కూడా మార్పు రావాలని రౌడీషీట్లను తొలగించాం అని అన్నారు. ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో టౌన్ సీఐ దేవేందర్, డోర్నకల్ సీఐ రాజేష్, బయ్యారం సీఐ రవి, ఎస్.ఐ తిరుపతి, రూరల్ ఎస్.ఐ దీపిక, పోలీస్ సిబంది పాల్గొన్నారు.



## పేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్ పథకం !

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాత వార్త:*



ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్. అబ్జల్ అన్నారు. శనివారం మండలంలోని గాలి వారి గూడెం గ్రామానికి చెందిన రావుల. ఎలమంచమ్మ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స చేయించుకోగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు మంజూరు చేయించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! ఆపాధలో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఒక వరంలా పనిచేస్తుందన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన డైరెక్టర్(పా)

*కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:*



సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెంలో చదువుతూ టాపర్ గా నిలిచిన ఐదుగురు ఎస్ఎస్సీ విద్యార్థులను సింగరేణి డైరెక్టర్ శితి జూ మరియు, సొసైటీ అధ్యక్షులు శ్రీ రీ. వెంకటేశ్వర్లు గారు అభినందించారు. ఈ సందర్భంగా సింగరేణి 9 స్కూల్లో ఎస్ఎస్సీ చదివిన 500 మంది విద్యార్థులలో 53 మంది విద్యార్థులకి 500 పైగా మార్కులు సాధించారు, అని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి.శ్రీనివాస్ వివరించారు. అష్మిత ఎస్ఈసీ 2 సింగరేణి పాఠశాలలో అన్ని పాఠశాలల్లో కల్లా అత్యధిక మార్కు సాధించి మొదటి స్థానంలో నిలిచింది అని వివరించడం జరిగింది. కొత్తగూడెం పాఠశాల విద్యార్థులలో ఆలియా తన్వీర్, సనా, విశాల్, యువన్, వర్ధన్ విద్యార్థులను అభినందించారు. వారి ఉన్నత చదువులకు ఆశీర్వదించడం జరిగింది. రాబోయే 2025-2026 ఎకడమిక్ ఇయర్లో సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ ఫలితములు సాధించాలని అందుకు ప్రణాళిక చేయాలని ఆదేశించడం జరిగింది. పాఠశాలల్లోని బోధన సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ విద్య అందించాలని కోరడం జరిగింది. యాజమాన్యం తరుపున సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని మన సీఎండీ విద్యకు అత్యుత్తమ ప్రాధాన్యం ఇస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కే సునీల్ కుమార్, ఎస్వోటు డైరెక్టర్ (పా) సుశీల్ కుమార్, సింగరేణి కొత్తగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి సుజాత, సీనియర్ ఉపాధ్యాయుడు డి ప్రతాప్ పూల్ సింగ్ పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆద్వర్యంలో శాంతిర్యాలీ

*గార్ల, మే10 ప్రభాతవార్త:*




ఛత్తీస్‌గడ్‌లో ఆదివాసీల, మావోయిస్టులపై కేంద్రప్రభుత్వం జరుపుతున్న మారణకాండను తక్షణమే ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని మండలంలోని వివిధ రాజకీయపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆద్వర్యంలో శనివారం మండల కేంద్రంలో శాంతిర్యాలీ నిర్వహించారు. స్థానిక నెహ్రూసెంటర్‌నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా నిర్వహించి అనంతరం పలువురు వ్యక్తులు మాట్లాడారు. దండకారణ్యంలోని అపారమైన ఖనిజసంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పాలని కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ, మావోయిస్టులపై మారణకాండ నిర్వహిస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, ఆదివాసీలను, అడవులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాద్యక్షులు జంపాల విశ్వ, బిఆర్ఎస్ మండల అద్యక్షులు, సొసైటి వైస్‌చైర్మన్, మాజిసర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మండల కార్యదర్శి గుగులోత్ సక్రు, బహుజన సాహిత్య వేధిక జిల్లా అద్యక్షులు వజ్రం నాగేశ్వరావు, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, సిపిఎం సినీయర్ నాయకులు కందునూరి ఈశ్వరలింగం, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య హరినాయక్, వివిధపార్టిల, ప్రజాసంఘాల నాయకులు మాళోత్ మాన్య, కత్తిబాలరాజు, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, యాకూబ్‌పాష, మాగంలోకేష్, అంకెపాక కిరణ్, రిత్విక్, తదితరులున్నారు.

## 20వ తేదీన పిలుపునిచ్చిన సమ్మెను వ్యతిరేకించండి

**- జాతీయ కార్మిక సంఘాల ఉనికి కోసం నిర్వహించే సమ్మె... రాజకీయ ప్రేరణతో కూడిన చర్య**

**- ఇది బాధ్యతారాహిత్యమైన నిర్ణయం... కార్మికులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలి: బీఎంఎస్**

*కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:*

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెలోని బీఎంఎస్ భవనంలో జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ, సీపీఆర్ఎంఎస్ బీవోటీ సభ్యులు) పి. మాధవ్ నాయక్ మాట్లాడుతూ... భారతదేశం ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. పాకిస్తాన్ తో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంలో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తీవ్రంగా పోరాడుతోంది. ఇటీవలి కాలంలో మెడికల్, భద్రతా అత్యవసర పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, కొన్ని కార్మిక సంఘాలు ఈ నెల 20వ తేదిన సమ్మెకు పిలుపునివ్వడం బాధ్యతారాహిత్యంగా మరియు శోచనీయంగా ఉంది. రాజకీయాలకి అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు పలుకుతున్న సందర్భంలో, కొన్ని కార్మిక సంఘాలు తమ ఉనికిని చాటుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ సమ్మెను ప్రేరేపించడం సమంజసం కాదు. కార్మికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండి దేశానికి అండగా ఉండేలా, మరింత బాధ్యతతో ప్రవర్తించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సంక్షోభ సమయంలో సమ్మెకు పిలుపు ఇవ్వడం జాతీయ ఐక్యతను దెబ్బతీయగల ప్రమాదాన్ని కలిగించగలదు. ఈ సమ్మెను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు తీసుకుని కార్మికుల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉంది. ఈ సమావేశంలో టిఎస్ పవన్ కుమార్, రామ్‌సింగ్, మొగిలిపాక రవి, ఉట్ల గణేష్, నాగ ప్రసాద్, యం. శ్రీనివాస్, జి వెంకటరెడ్డి, ఏ వెంకటేశ్వర్లు, రాజేష్, శ్రవణ్ కుమార్, శివకుమార్ తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో చికిత్స పొందుతు ఎఆర్ కానిస్టేబుల్ కన్నుమూత

*గార్ల, మే10 ప్రభాతవార్త:* మండల పరిధి మర్రిగూడెం పంచాయితీ పూసలతండా గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ మాళోత్ వీరన్న అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓఆసుపత్రిలో చికిత్స పొందుతు శుక్రవారం కన్నుమూసారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు వెల్ఫర్ డిఎస్పి విజయ్ ప్రతాప్, డిఎస్పి ఎన్ తిరుపతిరావు, గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ గార్ల ట్రైనీ ఎస్సై సయ్యద్ మైబూబి,లతో కలిసి పార్దివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. మండల పరిధి పూసలతండా గ్రామానికి చెందిన మాళోత్ వీరన్న మహబూబాబాద్ ఏఆర్ హెడ్‌క్వార్టర్ నందు కానిస్టేబుల్‌గా పనిచేస్తు గురువారం అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతు మరణించాడని మాళోత్ వీరన్న భార్య మాళోత్ లక్ష్మి పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ట్రైనీ ఎస్సై తెలిపారు.

# రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు

**-లారీల సరఫరా ఆలస్యం వల్ల ధాన్యం తడిస్తే లారీల కాంట్రాక్టర్ దే బాధ్యత**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

కోనరావుపేట, ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో రైస్ మిల్లర్లుఎలాంటి కోతలు విధించవద్దని , లారీల కొరత వల్ల అకాల వర్షాలకు దాన్యం తడిస్తే లారీల కాంట్రాక్టర్ దే బాధ్యత అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. కోనరావుపేట మండలం లోని బావుసాయిపేట, గోవింద రావుపేట తండా, వట్టిమల్ల, గొల్లపల్లి, నిమ్మపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి. ధాన్యం కొనుగోళ్ళ తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లారీ కాంట్రాక్టర్లు ప్రతి సెంటర్‌కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. సకాలంలో లారీల సరఫరా చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దుకొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎం లు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ శేషాద్రి, ఐకేపీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి, ప్రభాతవార్త:



రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునందుకొని తాను సైతం దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని అందజేసి గొప్ప మనసును చాటు కున్నారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సరిహద్దులో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు తాను సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను భారతీయుడను నేను భారత సైన్యానికి మద్దతుగా నిలబడతానని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి భారతీయుడు ఇండియన్ ఆర్మీకి మద్దతుగా నిలబడవలసిన సమయం వచ్చిందన్నారు. సరిహద్దులో పాకిస్తాన్ ముష్క రులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు తాను సెల్యూట్ చేస్తున్నానని పేర్కొ న్నారు. దేశ ప్రజలు గర్వించే విజయాలను అందిస్తున్న భారత సైన్యానికి పూర్తి సంఘీభావం తెలుపుతూ, తమ కర్తవ్యం గా దేశ రక్షణ నిధికి ప్రజా ప్రతినిధులు ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజే యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు విరాళం అందజేసినట్లు తెలిపారు. పహల్గంలో అమాయక ప్రజల ఉసురు తీసి విర్రవీగుతున్న ఉగ్రముకులు, వారిని భారతదేశం పైకి ఉసిగలిపిన పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ పేరుతో ఇండియన్ ఆర్మీ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియన్ ఆర్మీకి భారతదేశ పౌరులు మద్దతుగా నిలబడే సమయం వచ్చిందన్నారు. దేశ సరిహద్దుల్లో వీరోచితంగా పోరాడుతున్న భారత వీర జవాన్లకు సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమకు తోచిన విధంగా దేశ రక్షణ నిధికి విరాళం అందజేయాలని సూచించారు.

# అమర జవాన్లకు భారత్ సురక్ష సమితి నాయకులు నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సి ఎస్ రాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా వీరమరణం పొందిన భారత సైనికులకు చిత్రపటాలకు కొవ్వత్తులతో నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ భారత్ సైనికులు మరణించడం బాధకరమని అని అన్నారు. భారత్‌పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన సచిన్‌యాదవ్, మురళీనాయక్‌కు భారత్ సురక్ష తరపున ఘనంగా నివాళి అర్పించము. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న పాకిస్థాన్‌కు మన సైన్యం ధీటైన సమాధానం చెప్పాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశమంతా ఒక్కటై భారత సైనికులకు బాసటగా నిలబడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎ సి ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, అక్కినపెల్లి కాశీనాధం, బొయినీ పద్మాకర్, వేముల పోచమల్లు, మ్యానా సుధాకర్, నారెందుల శ్రీనివాస్, గంద్ర ప్రవీణ్ రావు, చంద సుగుణకర్ రావు, బండి సత్యనారాయన, రాజేందర్, ఎడమల వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రావు, రాజేశ్వర్ రావు, వేముల దేవర్నజ, కొత్తకొండ బాలన్న, కొంద్రు శ్రీనివాస్, ఆర్ ఎస్ ఎస్ వీరన్న, రామచంద్రం , గంగాధర్ , సంపత్ రావు, బొంధుకురీ శ్రీనివాస్, చంద్రశేఖర్, తునికి అంజన్న, పెండం గంగాధర్, మాజీ సర్పంచ్ కరుణాకర్, వి హెచ్ పి జిల్లా కోశాధికారి మమిడల రాములు, చీటీ శేఖర్ రావు, చెన్న రత్నాకర్, అంజన్న, పరందం, విఠల్, గదసు భుమన్న , రాపర్తి రవి, గంగాధర్, బిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత స్థానం

**-విలువలతో కూడిన విద్యతోనే గుర్తింపు**

**-మున్సిపల్ కమిషనర్ స్పందన**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యతోనే ఉన్నత స్థానం పొందుతారని, విలువలతో కూడిన విద్యతోనే సమాజం లో గుర్తింపు వస్తుందని మున్సిపల్ కమిషనర్ స్పందన అన్నారు. వేసవి సెలవుల్లో బాల బాలికల కోసం మాధవ సేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి 10 వరకు గీత విద్యాలయం ఆవరణలో నిర్వహించిన సంస్కార సాధన శిబిరం ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో ఉన్న గొప్పతనమే సంస్కారమని అన్నారు. నేటి విద్యావిధానం లో కేవలం ర్యాంకుల వెంట పడి పిల్లలకు సంస్కారం అందించడం లో విఫలం అవడం వల్లే సమాజం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుం దన్నారు. ఈ నేపథ్యంలో మాధవ సేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి సెలవులను సద్వినియోగ పరిచేవిధంగా సంస్కార సాధన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పది రోజులపాటు విద్యార్థులు నేర్చుకున్న శారీరక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ ఎస్ జిల్లా సంఘ్ ఛాలక్ డా. అకుతోట శ్రీనివాసరెడ్డి, నగర సంఘ్ చాలక్ జిడిగె పురుషోత్తం, డా. చింత రమేష్, అశోక్ రావు, మహిపాల్ రెడ్డి, చంద్ర శేఖర్, శివ కుమార్, సంతోష్, రమేష్, రాజు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అధికారి విధి నిర్వహణకు అందుబాటులో ఉండాలి

**సింగరేణి ఆర్జీ 2 అఫిషియేటింగ్ జీఎం ఎం.రాముడు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



దేశంలో కొనసాగుతున్న పరిస్థితుల నేప్యంలో పౌర రక్షణ డ్రిల్, తెలంగాణ ప్రభుత్వం, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సూచనల మేరకు ప్రతి అధికారి విధి నిర్వహణకు అందుబాటులో ఉండాలని సింగరేణి ఆర్జీ 2 అఫిషియేటింగ్ జీఎం ఎం. రాముడు సూచించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా ముఖ్య అధికారులతో శనివారం ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. సెలవులలో ఉన్న అధికారులు రద్దు చేసుకొని విధులకు హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, ఎజియం వర్క్ షాప్ ఎర్రన్న, ఓసిపి 3 ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్, ఏజెంట్ వకీల్ పల్లి ఎ. నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్టు ఇంజనీర్ రాజాజీ, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, ఎస్ఇ హరి ప్రసాద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె. సునీత, ఐటి ప్రోగ్రామర్ అశ్వని తదితరులున్నారు.

# సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు

**సీఐ ప్రకాష్ గౌడ్**

చొప్పదండి ప్రభాతవార్త:

సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ఎవరు నమ్మవద్దని చొప్పదండి సీఐ ప్రకాష్ గౌడ్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పోలీస్ స్టేషన్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారతదేశం పాకిస్తాన్ మధ్య జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల సందర్భంగా అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహించి అన్ని మతాల వారికి అవగాహన పరిచి మాట్లాడారు ఎటువంటి ఆవాంచనియా సంఘటనలు జరగకుండా అన్ని మతాలవారు సోదరభావంతో, మతాలకుఅతీథంగా నడుచుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దని, ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులు చేసుకోవద్దని, మతాల నుఉద్దేశించి కించపరిచే విధగా ఎవరు కూడా వ్యవహరించకుడదని తెలిపారు ఈ కార్యక్రమములో చొప్పదండి , ఎస్ఐలు మామిడాల సురేందర్, మనీషా, పలువురు సభ్యులుపోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అన్ని వర్గాలకు అందుతున్న రాజ్యాంగా ఫలాలు

### అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన హుసేన్‌నాయక్

*గూడూరు, మే 10, ప్రభాతవార్త*

సమాజంలోని అన్ని వర్గాలు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ప్రసాదించిన రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్నారని, అలాంటపుడు ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. గూడూరులోని బస్టాండ్ సెంటర్‌లో నూనతంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్‌అంబేడ్కర్ విగ్రహాన్ని శనివారం రాత్రి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హుసేన్‌నాయక్ మాట్లాడుతూ ఒక బంజారబిడ్డగా తాను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా గిరిజన, దళిత వర్గాలకు సేవ చేసే భాగ్యం రాజ్యాంగం ద్వారానే తనకు సంక్రమించిందన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కొన్ని వర్గాలు మాత్రమే లబ్దిపొందుతున్నాయన్న వాదన సరైంది కాదన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాజ్యాంగం రచించబడిందని గుర్తించాలన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి నాయకుడు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన సాయం పూర్తి స్థాయిలో ఉంటుందన్నారు. రూ.200 కోట్లతో మహబూబాబాద్ ప్రాంత అభివృద్ధికి నిధుల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. గూడూరులో ఎస్‌బిఐ బ్యాంకు ఏర్పాటు చేయిస్తానన్నారు. మండలంలోని సీతానాగారంలో గత అనేక సంవత్సరాలుగా నెలకొని ఉన్న భూసమస్యకు నెల రోజుల్లో పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. తాను విద్యనభ్యసించిన మచ్చర్ల, గూడూరు పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 500 మంది నిరుపేద విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఎజెన్సీ గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణకు ఐటిడిఎ ద్వారా 500 లైట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. సామాజిక కార్యక్రమాల కొరకు ఎంతో కొంత సాయమందించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంబేడ్కర్ గురించి రానున్న తరాల వారికి తెలియాలంటే గ్రామగ్రామాన ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని, అంబేడ్కర్ జయంతి, వర్ధంతిలు తప్పని సరిగా నిర్వహించాలన్నారు. నియోజకవర్గాల పునర్విభజన కనక చేపడితే గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం అయే అవకాశం మెండుగా ఉందని, అయితే అందరు కలిసికట్టుగా ప్రయత్నిస్తే మాత్రమే ఇది సాధ్యమవుతుందన్నారు. అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు ముందు పక్కనే ఉన్న కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ కత్తి స్వామి, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, ఏపూరు రవీందర్‌రెడ్డి, తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్‌రావు, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, పార్నంది రామయ్య, పింగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

**సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దు**

**-- జిల్లా ఎస్పీ మహేష్ గితే ఐపిఎస్**

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

భారతదేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని జిల్లా ఎస్పీ మహేష్ గితే ఐపిఎస్ తెలిపారు. శనివారం జిల్లాలోని మిడ్ మ్యానేర్ డ్యామ్ లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికూడే, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలన్నారు.

## శనిగరం గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలి

**-- 33 కెవి లైన్ వేయడం ఆపి వేయాలి**

**-- గ్రామస్తుల డిమాండ్**

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో ప్రస్తుతం 11 కెవి లైన్ ఉంది. ఇప్పుడు 33 కెవి లైన్ వేయడానికి పనులు ప్రారంభించారు. ఈ నిర్ణయం వల్ల గ్రామ ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతూ గ్రామంలో 33 కెవి లైన్ వేయడాన్ని ఆపివేయాలని, గ్రామ చివరి నుండి వేయాలని కోరుతూ కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం సమర్పించారు. గతంలో 11 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్ కు గురైన వారు, అవయవాలను కోల్పోయిన వారు ఉన్నారని, 33 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్‌తో ప్రమాదం మరింత పెరుగుతుందని భయపడుతున్నామని, గ్రామ ప్రజల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందని భయాందోళన చెందుతున్నారు. గ్రామ చివరి నుండి 33 కెవి లైన్ వేయించడం ద్వారా గ్రామ ప్రజల భద్రతను కాపాడవచ్చని వారు అంటున్నారు. సంబంధిత అధికారులు తగు ఆదేశాలు జారీ చేసి, గ్రామ ప్రజల భద్రతను నిర్ధారించాలని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై అవగాహన

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం చెరువు వద్ద పనులు చేసిన ఉపాధి హామీ కూలీలకు శనివారం నాగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వడదెబ్బ పై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు, వ్యవసాయ కూలీలకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, శుభ్ర ంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్తలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండ వేడిమికి డీహైడ్రేషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు.

## కేసు నమోదు చేసి ఈడి చేత విచారణ జరిపించాలి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన అవినీతిని సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి ఈడి చేత సమగ్ర విచారణ జరిపించాలని జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో 2006 నుండి 2025 వరకు అయ్యప్ప దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు, భక్తులు కానుకలు గా ఇచ్చిన కోట్లాది రూపాయలను అయ్యప్ప దేవాలయంలో తామే అన్నట్టుగా వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన కోట్లాది రూపాయలను వివిధ రైస్ మిల్లులకు, కాటన్ మిల్లులకు కాన్వాసింగ్ లకు చెక్కుల రూపకంగా కోట్లాది రూపాయలను అన్యాక్రాంతం చేసినారని, అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్ని తానే అని వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు వారు వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు తొత్తులుగా మారి పవిత్రమైన దేవాలయాన్ని, దేవాల యానికి సంబంధించిన డబ్బును వారి స్వార్థ ప్రయోజనాల కోసం అయ్య ప్ప దేవాలయంలోని భాగస్వాములకు అయ్యప్ప స్వాములకు భక్తులకు తెలియజేయకుండానే వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు డబ్బుతో పాటు దేవాలయానికి సంబంధించిన భూముల పైన ఈడి చేత సమగ్ర విచారణ జరిపించి వివిధ రైస్ మిల్లులకు, కాటన్ మిల్లులకు కాన్వాసింగ్ లకు వ్యాపారులకు లావాదేవీల ద్వారా జరిపిన డబ్బును తిరిగి అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన డబ్బును భూములను తెలంగాణ ప్రభుత్వం దేవాదాయశాఖ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు.




## ప్రొపేసర్ ఈసం నారాయణరావు ను కలిసిన ఆదివాసీ ఉద్యోగులు

*గంగారం10 మే ప్రభాతవార్త*

కాకతీయ విశ్వవిద్యాలయం జంతు శాస్త్రం విభాగ ఆచార్యులు కేయూఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణను ములుగు



జిల్లా లో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పటు చేసిన సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం లోగో డిజైన్ కమిటీలో నియమించిన సందర్బంగా గంగారం మండల ఆదివాసీ, ఉద్యోగ సంఘాల నాయకులు ఈసం నారాయణరావు ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సువర్ణపక పాపారావు,యీర్ప అంతరవు,మూడీగా రాంచెందర్,ఈర్ప సూరయ్య,ఈసం సారంగపని, మూడీగా లక్షీ మ్నారాయణ,ఈసం శ్రీనివాస్,వట్టం సుధాకర్,తదితరులు పాల్గొన్నారు

## నమ్మాళ్వార్ పరమపదోత్సవ వేడుక

*గూడూరు, మే 10, ప్రభాతవార్త*

స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం మూడవ రోజు నమ్మాళ్వార్



పరమపదోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోజు సాయంత్రం ఆలయంలో దివ్య ప్రబంద పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి గరుడవాహన సేవను నిర్వహించారు. ఈనెల 8 నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా మూడు రోజుల పాటు అధ్యయనోత్సవాలు నిర్వహించే క్రమంలో శనివారం నాటితో ఆ ప్రక్రియను పూర్తి చేసారు. ఈనెల 11న ధ్వజస్థంభ పట ఆవిష్కరణతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఆ తెల్లవారి స్వామి వారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించేందు ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరిస్తున్నారు.

## పురుగులమందు తాగిన యువకుడు మృతి

*కేసముద్రం, మే 10, ప్రభాతవార్త*

మనస్థాపంతో పురుగులమందు తాగి ఆత్మహత్యయు యత్నించిన మండలంలోని భూక్యారాంతండా శివారు అవుసలతండాకు చెందిన జాటోతు మోహన్ (22) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఉః మురళీధర్‌రాజు తెలిపారు. డిగ్రీలో కొన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణత సాధించలేదనే మనస్థాపంతో ఈనెల 6న మోహన్ పురుగులమందు తాగి అస్వస్థతకు గురయ్యాడని, వెంటనే వైద్య చికిత్సకై ఆసుపత్రికి తరలించగా శనివారం ఉదయం మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. తండ్రి వాల్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

# మంత్రి, సింగరేణి సీఎండీని కలసిన ఐఎన్టియుసి నాయకులు

*కోల్ బెల్ట్, మే 10, ప్రభాతవార్త*

సింగరేణి లో ప్రస్తుతం నెలకొన్న పలు కార్మిక సమస్యల పరిష్కారానికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ని , బి.జనక్ ప్రసాద్ అధ్యక్షతన భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బెతెల్లి మధుకర్ రెడ్డి, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా జన ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలపై పలు ముఖ్య అంశాలు పరిశీలనకు తీసుకువచ్చారు. ప్రధానంగా పెర్క్స్ పైన ఉన్న ఆదాయపన్ను (ఇన్‌కమ్ ట్యాక్స్) మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, కార్పొరేట్ మెడికల్ బోర్డ్ మార్పు, మెడికల్ అటెండెన్స్



నిబంధనల్లో సవరణ, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, సింగరేణిలో ఐటి కంపెనీ స్థాపన, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాక ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 3,700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదాలత్ నిర్వహించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర హౌసింగ్ మరియు రెవిన్యూ శాఖ మంత్రిని బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. సింగరేణి కార్మికుల కోసం సొంత ఇంటి పథకం త్వరితగతిన అమలు చేయాలనే విజ్ఞప్తి చేయగా, మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, ధర్మపురి , త్యాగరాజన్, కంపెల్లి సమ్మయ్య , జెట్టి శంకర్ రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు దాను, తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*కాళేశ్వరం, మే 9, ప్రభాతవార్త*



కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయని, సరస్వతి పుష్కరాల ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలుండటంతో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, సరస్వతి మాతా విగ్రహం, జ్ఞాన దీపం, స్టాల్స్, పుష్కర స్నానాలు ఆచరించే నది ప్రాంతం, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు,



మరుగుదొడ్ల ఏర్పాట్లు వంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొద్ది రోజులు మాత్రమే సమయం ఉన్నందున రేయింబవళ్లు పనులు జరగాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. సరస్వతి మాతా విగ్రహం పూలతో ముస్తాబు చేయాలని సూచించారు. పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని, భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పనులన్నింటిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నిరంతరం పర్యవేక్షి స్తూ, అధికారులకు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ శక్తితో మహిళల సాధికారత

**-బాలికల భద్రత భరోసా**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మిషన్‌శక్తి ద్వారా జిల్లాలోని బాలబాలికలకు భద్రత, భరోసా కల్పించడంతోపాటు మహిళల సాధికారత కోసం వివిధ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ శాఖ ద్వారా మహిళలు సామాజిక, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడం కోసం క్షేత్రస్థాయిలో మహిళా చైతన్యానికి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 395అవగాహన కార్యక్రమాలను చేపట్టి తద్వారా జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య సభ్యులకు గాను మొత్తం 31,247మందికి మహిళా సాధికారతకు కావల్సిన అన్ని ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించామన్నారు. అలాగే బాలబాలికల



సంరక్షణ, అభివృద్ధి, రక్షణకోసం వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాలికలు ఉపయోగించిన శానిటరీ నాప్కిన్స్ ని చెత్త డబ్బాల్లో వేయటంవల్ల నాప్కిన్లోని ప్రమాదకరమైన రసాయనాల కారణంగా ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తకుండ ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలకోసం ఇన్సినరేటర్లను జిల్లాలోని ప్రతిపాఠశాల, కళాశాలల్లో ఏర్పాటు చేశామన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి, జిల్లా హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (డీహెచ్ఇడబ్ల్యు) నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో (బీబీబీపీ) కార్యక్రమం కింద జిల్లాలోని 12కేజీబీవీలు, మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ కళాశాలలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, ఎస్టీ డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం రుతుక్రమ సంరక్షణకు శానిటరీ నాప్కిన్‌లను దహనం చేసే ఇన్సినరేటర్ (దహన యంత్రం)లను ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండా బాలికల భద్రత, రక్షణ, రుతుచక్ర పరిశుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం, తదితర అంశాలపైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యంత జాగ్రత్తగా వీటిని ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది విద్యార్థినులకు ప్రయోజనం చేకూరిందని కలెక్టర్ తెలియచేశారు.

## ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సింగరేణి జిఎం

*కోల్ బెల్ట్, మే 10, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని కృష్ణ కాలనీ అంబేద్కర్ స్టేడియం లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరాన్ని నెల పాటు నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా సెక్రెటరీ సురిమిళ్ళ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా భూపాలపల్లి సీఐ నరేష్ హాజరయ్యారు. ఏరియా జిఎం మాట్లాడుతూ సింగరేణి క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని, వారి అభివృద్ధికి తోడ్పడు అందిస్తుందని, మరియు క్రీడాకారులకు కావలసిన వసతి సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా భూపాలపల్లి సిఐ మాట్లాడుతూ క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసమే కాక శారీరక దృఢత్వాన్ని కలిగిస్తుందని క్రమశిక్షణ నేర్పిస్తుందని ఆయన తెలియజేశారు, యువత మత్తు పానీయాలకు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స. శ్రీనివాస్, జిమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కోచ్ లు రాజ్ కుమార్, తిరుపతి మరియు సుమారు 90 మంది శిక్షణ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సర్వేయర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**-లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు**

**ఇదొక సువర్ణ అవకాశం**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతు న్నట్లు జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైౖ అభ్యర్థు లు తెలంగాణలోని అన్ని మీ సేవా కేంద్రాలలో లైసెన్స్ సర్వేయర్ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయకోవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల అర్హతలు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ డ్రాఫ్ట్ మెన్ (సివిల్)డిప్లొమా (సివిల్)బిటెక్ (సివిల్)లేదా ఇతర సమానమైన అర్హత దరఖాస్తు చేయు విధానం దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ మే5 నుండి మే 17వ తేదీ వరకు మీ సేవా కేంద్రాలలో మాత్రమే రూ.100 చెల్లించి పొందవచ్చునని అన్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 17న(మీ సేవ కేంద్రాల్లో మాత్రమే) ఫీజు వివరాలు ఓసీ అభ్యర్థులకు రూ.10,000/-, బీసీ అభ్యర్థులకు రూ.5,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500/-అని తెలిపారు. లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని అన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టంచేశారు.